# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం

22.01.2026


# పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మండల పశువైద్యులు డాక్టర్ నేతాజీలి

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 21:**

రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట మండల పశు వైద్య అధికారి నేతాజీ అన్నారు బుధవారం నాడు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్దక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో ఆయన పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించారు మరియు పశువులలో వచ్చే వ్యాధులు వాటి నివారణ టీకాల గురించి పశువు పోషణ మేలు జాతి పశు సంతతి గురించి గోపాలమిత్ర సేవల గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి తగిన మంజులను అందజేశారు మరియు దూడలకు నట్టల నివారణ మందులను వేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవయ్య ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు పాడి రైతులు గోపాలమిత్ర సూపర్వైజర్ ఏ చుక్కారెడ్డి గోపాల మిత్రులు వి అశోక్ జి శ్రీనివాస్ ఎస్ సంతోష్ జి సాయిలు ఎల్ .ఎస్ .ఏ జానకి ఓఎస్ అజ్మత్ వాడి రైతులు పాల్గొన్నారు.



# వైభవంగా మార్కండేయ జయంతి

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 21:**

నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో బుధవారం మార్కండేయ జయంతిని వైభవంగా నిర్వహించారు. ఉదయం చంద్రమౌళీశ్వర మార్కండేయ స్వామికి చండీ ఉపాసకులు గురు రాజ్ శర్మ, వెంకట్ పంతులు,ఆలయ కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో అభిషేకం, ధ్వజారోహణం, డోలాహరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మార్కండేయుడు కారణజన్ముడని, సాక్షాత్తు యమ ధర్మరాజుచే చిరంజీవిగా ఆశీర్వదిం చబడ్డాడని అన్నారు. ధర్మబద్ధమైన జీవితాన్ని ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. అనంతరం పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహరాజు, లింగాపూర్, హనుమంతరావుపేట్, వెంకటాపూర్ సర్పంచులు,రామకృష్ణ పంతులు,కాశీనాథ్ ఆలయ శివ స్వాములు, భక్తులు, మహిళలు,పద్మశాలి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కాగా భక్తులకు గోస్కే లస్మన్న ఈశ్వరమ్మ, సోమ సాయిలు బుజ్జమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.



# ఓం ప్రకాష్ డాక్టరేట్ పొందిన సందర్భంగా సన్మానం

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 21:**

ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలింగ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓంప్రకాష్ గారు ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానం చేసిన నారాయణఖేడ్ ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ సార్ప్రిన్సిపాల్ నారాయణ సార్ మాట్లాడుతూ డాక్టర్ . డి.ఓం ప్రకాశ్ చేస్తున్న సేవలు కొనియాడుతూ నేటి యువతి,యువకులు సామాజిక సేవలలో ముందుండాలని కోరారు.ఓం ప్రకాష్ కు డాక్టరేట్ పొందిన సందర్భంగా శాలువాతో సన్మానం చేసిన నారాయణఖేడ్ ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. నారాయణ సార్ ను హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాములు సార్, ఓం ప్రకాష్ సార్, షాబాద్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# న్యాయవాది దూస రఘుకు సన్మానం

- భావన ఋషి సమాజ సేవ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగ గెలుపొందిన దూస రఘు
- శాలువాతో సన్మానించిన న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ భావన ఋషి సమాజ సేవా పద్మశాలీ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన న్యాయవాది దూస రఘు ను బుధవారం బార్ హాల్లో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ గౌడ్, సుంకపాక నవీన్, బొడ్డు గంగరాజు, బీమా మహేష్ బాబు, మారు మొఖం అనిల్ కుమార్, తదితరులున్నారు.



# వందలాది వాహనాల్లో హైదరాబాద్‌కు

# కాంగ్రెస్ నేత మూల రాజిరెడ్డి

- వెయ్యి మందికి పైగా అనుచరులతో- బీఆర్ఎస్‌లో చేరికకు నిర్ణయం
- కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్న రాజిరెడ్డి

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

కాంగ్రెస్ నేత మూల రాజిరెడ్డి వెయ్యి మందికిపైగా అనుచరులతో కలిసి ఆయన బీఆర్ఎస్‌లో చేరనున్నారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో తన అనుచరుల తో కలిసి రాజిరెడ్డి గులాబీ కండువా కప్పుకోనున్నారు. దీనికోసం చెన్నూరు నియోజకవర్గం నుంచి హైదరాబాద్‌కు తన అనుచరులతో కలిసి వందలాది వాహనాల్లో హైదరాబాద్‌కు బయల్దేరారు. కాసేపట్లో తెలంగాణ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు



# మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా శనిగరపు సందీప్ ఏకగ్రీవం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 21:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో బుధవారం రోజున ఉప సర్పంచ్‌ల ఫోరం కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ మరియు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది ఈ సమావేశంలో ఎల్కతుర్తి మండల పరిధిలోని 11 గ్రామాల ఉప సర్పంచ్‌లు పాల్గొని దండేపల్లి గ్రామానికి చెందిన శనిగరపు సందీప్‌ను ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే గోపాల్‌పూర్ గ్రామ ఉప సర్పంచ్ మారుపాక సందీప్‌ను ఉపాధ్యక్షులుగా బావుపేట గ్రామానికి చెందిన మేకల బాబును గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని 11 గ్రామాల ఉప సర్పంచ్‌లు పాల్గొని ఏకాభిప్రాయంతో నాయకత్వాన్ని ఎన్నుకున్నారని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శనిగరపు సందీప్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఉప సర్పంచ్‌లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు తన ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు





తెలియజేశారు

# 6 వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూక్య రాంబాబు ను అత్యదిక మెజారిటితో గెలిపించాలి

- బిసాధినేని శ్రీనివాస రావు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ జనవరి 21**

మిర్యాలగూడ పట్టణము లి6 వ వార్డు ఇందిరమ్మ కాలనీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశము వార్డుపార్టీ వార్డు కమిటి అధ్వర్యంలో నిర్వహించారుఈ సమావేశానికి లిమాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాస రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మన పార్టీ అభ్యర్ధి , మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పి.ఏ భూక్య రాంబాబు రావటంతో గిరిజనులు అంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.. భవిష్యత్తులో వారి ద్వారా మనం మన కాలనికి అన్నీ పెండింగ్ పనులు చేసుకోవచ్చని అన్నారు.. కావున అందరు సమిష్టిగా కృషి చేసి మన పార్టీ సైనికులు ఈ 20 రోజులు అవిశ్రామంగా కష్టపడి మన అభ్యర్థి భూక్య రాంబాబుని భారి మెజారిటితో గెలిపించి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు కి కానుకగా ఇవ్వాలని కోరారు..కార్యక్రమములో వార్డు లి బి ఆర్ఎస్ అధ్యక్షులు సుంకోజు మురళి చారి, తిరందాస్ విష్ణు, షేక్ ఫయాజ్, మెరుగు రాజు యాదవ్, వర్కాల సురేష్,



సాధినేని శ్రీనివాస రావు, పులిపలుపుల శ్రీనివాస్ గౌడ్, హాజార్ సింగ్, మేకల వెంకన్న, రేవన్,వి.వి రావు,రఘురామయ్య, ఇస్లావత్ రమేష్, లాలు నాయక్, రమేష్ చారి,నాగర్జు, పానుగోతు సురేష్, యాదగిరి రాజు, అలీం భాయ్, ఇక్బాల్, సాంబయ్య చారిలి తదితరులు ఉన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠాలో ఇద్దరి అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దుకాణాల షట్టర్లు లిఫ్ట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న ముఠాలో ఇద్దరు మైనర్లను పోలీసులు అరెస్ట్‌చేశారు. ఈ మేరకు ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. జిల్లాలో షట్టర్లు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా సభ్యుల్లో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన ఇద్దరు కూడా మైనర్లు కావడం గమనార్హం. ముఠా అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ రాజేశ్ చంద్ర వెల్లడించారు. నాలుగు షట్టర్లు ధ్వంసం చేసి..కామారెడ్డి పట్టణంలో ఈనెల 8న నాలుగు షట్టర్లు పగులగొట్టి చోరీలకు పాల్పడటంతో పాటు రెండు బైక్‌లు చోరీకి గురైన ఘటనపై జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈనెల 13న మరోసారి కామారెడ్డికి వచ్చినట్టుగా గుర్తించిన పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిఘా వేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను పట్టుకున్నారు. వారిని విచారించగా నలుగురు ముఠా సభ్యులుగా ఏర్పడి రాత్రి పూట, తెల్లవారుజామున ఎవనిజూ లేని సమయంలో మెయిన్ రోడ్లపై తాళం వేసి ఉన్న దుకాణాలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నట్టుగా తేలింది.ఇద్దరు కాపాలాగా ఉంటే..చోరీల సమయంలో నిందితులు ఇద్దరు కాపలాగా ఉంటే.. మిగిలిన వారు మాస్కులు, గ్లౌజులు ధరించి ఇనుప రాడ్లతో షటర్లను పైకిలేపి లోపలికి ప్రవేశించి నగదు, వస్తువులు దొంగిలించి ముందుగా సిద్ధంగా ఉంచుకున్న బైక్‌లపై పారిపోతున్నట్టుగా విచారణలో వెల్లడైంది.




నలుగురిలో మహారాష్ట్ర హింగోలి జిల్లాకు చెందిన ఇద్దరు మైనర్లను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. మరొక ఇద్దరిలో ఏ1 సోను పిరాజ్ పవార్, ఏ2 అనికేతన్ జాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. సోను పిరాజ్ అనేక మందిని ముఠాలుగా ఏర్పాటు చేసినట్టుగా తెలిసిందన్నారు. పరారీలో ఉన్నవారి కోసం గాలిస్తున్నామన్నారు. అరెస్టయిన వారి వద్ద నుంచి బైక్, ఇనుప రాడ్లు, మాస్కులు, గ్లౌజులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. జిల్లాలో అనుమానాస్పద వ్యక్తులు కనపడితే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. సమావేశంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ సీఐ నరహరి పాల్గొన్నారు.

నీలగిరి వార్త
సంపాదకీయం

# లోక్‌పాల్ తోనే రాజకీయ అవినీతికి అడ్డుకట్ట !

త్వం శుంఠ అంటే..త్వం శుంఠ అన్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు నడుస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం . .అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పుడే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పుడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవస్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్ఎస్ నేతల అవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది. ఈ క్రమంలో వీరి అవినీతిపై చర్యలు ఉంటాయనుకోవడం కూడా అత్యాశే అవుతుంది. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. రెండేళ్లుగా సాలీడు దారంలా సాగుతోంది. ఇందులో భాగంగా తాజాగా మాజీ మంత్రి హరీష్‌రావును సిట్ అధికారులు 7 గంటలపాటు విచారించారు. సిట్ విచారణపై ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే నాకు నోటీసులు ఇవ్వడం కాదని, రాజకీయంగా కొట్లాడుదాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం సహా అనేక అవినీతి కేసులు ఉన్నా ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తున్న అధికార కాంగ్రెస్ నేతలు తాము అవినీతి బురదలో కూరుకు పోయారు. ఒక్కో మంత్రి మీద ఒక్కో అవినీతి బయటపడుతోంది. దీనినిబట్ట అవినీతి రాజకీయ పార్టీల హక్కుగా మారిందని అర్థం చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేసు, కాళేశ్వరం వంటివననీ పిచ్చకుంట్ల, లొట్టపీసు కేసులని బిఆర్ఎస్ వాదిస్తోంది. కాగ్రెస్ పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని హరీష్ రావు వ్యాఖ్యానించడం, ఆయన తప్పించుకునే రాజకీయ తెలివిని ప్రదర్శించారని గుర్తించాలి. ఇకపోతే సింగరేణి సంస్థ నిబంధనలు మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బావమరిదికి రూ.1,600 కోట్ల టెండర్లు కట్టబెట్టారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బొగ్గు కుంభకోణంపై నిగ్గు తేల్చడం కోసం సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అనేక కుంభకోణాలకు పాల్పడిందని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. మంత్రుల వద్ద వాటాల పంచాయితీ నడుస్తున్నదని దుయ్యబట్టారు. గతంలో సింగరేణిపై ఏ ప్రభుత్వం కూడా అజమాయిషి చేయలేదని, కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అజమాయిషీ చేస్తూ, తద్వారా సంస్థను నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. మొత్తానికి వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని అంటారు. అవినీతి ఆరోపణలను అవినీతి ఆరోపణలతో తిప్పికొట్టడం ఇప్పుడు రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. సింగరేణి సంస్థకు నష్టం చేకూరేలా చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చినప్పుడు దానిని సరిదిద్దుకొని సంస్థ ఖజానాకు గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీది. సింగరేణిపై కాంగరెస్, బిఆర్ఎస్ పార్టీలు గద్దల్లా పడి దోచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. బొగ్గు మంత్రిగా ఉన్నా కిషన్ రెడ్డి ఏం చేస్తున్నట్లు అన్నది చెప్పాలి. కేంద్రం నిజాయితీగా ఎందుకు వ్యవహరించడం లేదు. అవినీతిపరులను ఎందుకు బోను ఎక్కించడం లేదు. ఇవన్నీ శేష ప్రశ్నలు. సాధారణ టెండర్లలోనూ బిడ్ వేసే ముందు కాంట్రాక్టర్లు పనిచేసే ప్రాంతాన్ని సందర్శించి టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాలతో బేరీజు వేసుకుంటారు. ప్రీబిడ్ సమావేశంలో తమ అనుభవాలు, సమస్యలు, అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచి పరిష్కారాలు, వెసులుబాట్లను ప్రతిపాదిస్తారు. కానీ సింగరేణి టెండర్లు మైనింగ్‌కు సంబంధించినవైనందున భౌగోళిక పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అవినీతి వ్యవహారాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కచ్చితంగా టెండర్ నోటిఫికేషన్‌లోనే కొత్త షరతులు పెట్టాల్సి ఉంటుంది. ఒడిశా అంగూల్ జిల్లాలోని నైని కోల్‌బ్లాక్‌ను 2015లో దక్కించుకున్న సింగరేణి సంస్థ, 2200 ఎకరాల విస్తీర్ణంలోని ఆ బ్లాకులో 200 ఎకరాల విస్తీర్ణానికి బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పూర్తి చేసి, పనులు అప్పగించింది. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో ఐదేండ్ల పాటు బొగ్గు వెలికితీతకు పిలిచిన ఆ టెండర్లలో ఐదు సంస్థలు పోటీపడ్డాయి. చివరికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన వీపీఆర్ సంస్థ టెండర్ దక్కించుకున్నది. రోజుకు 30వేల క్యూబిక్ మీటర్ల ఓబీని ఈ సంస్థ వెలికి తీస్తున్నది. అతను కూడా రాజకీయ పార్టీకి చెందిన వాడే ఆవడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడింది. టెండర్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలనుకుంటే సైట్‌ను పరిశీలించిన ప్రతి కంపెనీకి ఇప్పటికే సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉన్నది. ఆ మేరకు సుశీ కంపెనీతో పాటు పలు కంపెనీలు కూడా పదేపదే అధికారులకు ఫోన్ చేసి తమకు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతున్నా అధికారులు జారీ చేయలేదంటే.. ప్రభుత్వ పెద్దల ఆదేశాల కోసం వేచి చూస్తున్నారనేది బహిరంగ రహస్యం. అయితే నైనీ టెండర్లకు సంబంధించి అసలు ఈ సర్టిఫికెట్ ఎవరు జారీ చేయాలనే దానిపైనా సింగరేణిలో స్పష్టత లేదనే ప్రచారం జరుగుతుందంటే పక్రియ ఎంత గుడ్డిగా కొనసాగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో విచారణ జరగాలి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో వస్తున్న ఆరోపణలపై విచారణ జరగాలి. బిఆర్ఎస్ పదేళ్ల పాపాలపైనా విచారణ సాగాలి. చంద్రబాబు, జగన్ పాపాలపైనా విచారణ జరగాలి. అందుకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం.

# పార్లమెంటునేలుతున్న దండం సెంగోల్

ప్రజాస్వామిక ప్రభుత్వం రాజరికపుటాచారాలను కొత్తగా ఇపుడు స్వీకరించడం అనుచితం. తగని పని. ఒక మతచిహ్నం రాజ్యాధికార లాంఛనమా? అయితే మిగతా మతాల సంగతేమిటి? ఇంకా ప్రజాస్వామ్య ప్రభుత్వానికి రాచరికపు వాసనలు పోలేదు. ప్రజాస్వామిక సంస్కృతి అలవడనే లేదు.

ఇంకా రాచరికాల పేర్లే చలామణిలో ఉన్నాయి. ఎందుకో ప్రత్యామ్నాయాల కొరకు ప్రయత్నించలేదు. పాత అలవాట్లు వదులుకోలేదు. మళ్ళీ రాజరికపు మాయముంతలోంచి రాజదండం ప్రత్యక్షమైంది. ఎటువైపు మన ప్రజాస్వామ్యం. ఎందుకీ మార్పు?

ఇట్ల దండాన్ని ధరించడం రాచరికపు ఆనవాయితీ. రాజచిహ్నాలలో ప్రధానం. అధికారానికి గుర్తు. రాజదండమే రాజుకు అధికారాన్నిస్తుందని నమ్మిక. రాజుగా ఏలబోయే ఉత్తరాధికారి 'దండ గ్రహణం' చేయాలి.

ఆచారం. పండితులు, గురువులు, పూజారులు, అధికారులు ధరించేవి కూడా దండాలే. వేద కాలంలోనే ధర్మదండం వుండేదని దాన్ని 'మిత్రవరుణ దండమంటా'రని ప్రసిద్ధ చరిత్రకారిణి రేఖారావుగారు రాసారు.

శివుని చేతిలో 'సెంగోల్' ఉండేదా? పట్టడక్కల్ లోనే తాండవ శివుని చేతిలో కనిపిస్తున్నది.( విరూపాక్ష దేవాలయం పట్టడకల్, 8వ శతాబ్దం ) దండం చివర నంది ఉండడం విశేషం.

శివుడు తన వాహనమైన నంది ఉన్న దండాన్నెందుకు ధరించాడు. శివుని తాండవానికి ఆ పేరు రావడానికి శివుడు తన ప్రధాన పరివారజనుడైన 'తండు'నికి నాట్యవిన్యాసమైన ఊర్ధ్వజాను కరణాన్ని బోధించాడట. తండునికి బోధించిన నాట్యమే తాండవమైందని రేఖారావుగారి వివరణ. తండుడే ఈ నాట్యశాస్త్రాన్ని భరతునికి బోధించాడు. తండునితో ఉన్నవాడు నంది. నంది అమోఘమైన నాట్యవేత్త. నందిని నందికేశుడని ఈశ్వరునితో సమంగా సంబోధిస్తారు. శైవశాఖలలో నందీశ్వర మతం ఉందని విన్నాను. శివుడు తన నాట్యం ద్వారానే నందికి జ్ఞానబోధ చేసాడని.

కొన్ని దేవాలయాలలోని శిల్పాలలో అధికార నంది ఒకరు. నంది మానవరూపంలో దండం ధరించి, నిలబడి, లేదా ఆసనస్థితిలో కనిపిస్తాడు. నంది అనుమతి లేనిదే శివదర్శనం జరుగదు. నందిదండాన్ని, సెంగోల్ ను శివుడెందుకు ధరించాడు. ఇది కొత్త ప్రతిమాలక్షణం. అంతకుముందు మనకు ఎక్కడా కూడా సెంగోల్ తో కనిపించడు శివుడు. బాదామీ చాళుక్య శిల్పాలలో కొన్ని శిల్పాల వెనక నందితల తప్పనిసరిగా వుండడం చూడవచ్చు. ఇది ఒక సింబాలిక్ ప్రజంటేషన్.

నందివున్న దండాన్ని అధికారదండంగా గౌరవించేది శైవులలో కొందరు. నందిని అధికారనందిగా, అతని చేతిలోని దండాన్ని అధికారదండంగా గౌరవించడం ఒక ఆచారంగా వస్తున్నది. చోళుల పాలనాకాలంలో సెంగోల్ ప్రసిద్ధికెక్కింది. ఈ దండాన్ని కేవలం రాజు మాత్రమే ధరించడం లేదు. గురువులు, మతాధిపతులు ధరిస్తున్నారు. దాన్నిపుడు రాజదండమనడం విశేషం.










# భాషా శాస్త్రవేత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సాహిత్య సేవ

ప్రకాశం నుంచి ఫిలడెల్ఫియా వరకు ప్రస్థానం ఇరవయ్యవ శతాబ్దపు భాషాశాస్త్ర కోవిదులలో ఎన్నదగ్గ వ్యక్తి.భాషా శాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, అధ్యాపనం చేయగల సత్తా నిరూపించుకున్న పండితుడు భద్రిరాజు కృష్ణమూర్తి.ద్రావిడ భాషాశాస్త్రవిజ్ఞానిగా ఈయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు.గత శతాబ్దంలో ఆధునిక శాస్త్ర పద్ధతులలో ద్రావిడభాషా పరిశోధనను జరిపి ద్రావిడభాషాధ్యయన రంగానికి శాస్త్రీయతను కూర్చి స్థిరమైన పునాది ఏర్పరచిన వారిలో ముఖ్యులు.ఈయన 2003లో రచించిన ద్రవిడియన్ లాంగ్వేజెస్ పుస్తకం గత రెండు శతాబ్దాల్లో ద్రావిడ భాషాధ్యనంలో సాధించిన అభివృద్ధిని సాధికారకంగా చర్చించి నేటి తరం ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల పాలిటి ప్రమాణ గ్రంథంగా నిలిచిందని చెప్పవచ్చు. ద్రావిడ భాషా తత్వాన్ని గురించి,తెలుగు ధాతువుల ప్రాతిపదిక స్వరూప స్వభావాల గురించి,తెలుగు భాష నవీకరణ గురించి ఎన్నెన్నో పరిశోధనా గ్రంధాలు, వ్యాసాలు రచించాడు.నేటి భారతీయ భాషాశాస్త్రవేత్తల్లో,మౌలిక భాషా పరిశోధకుల్లో,ఆధునిక నిఘంటు నిర్మాతల్లో అగ్రగణ్యులయి ప్రపంచప్రఖ్యాతి పొందిన ఒకే ఒక్కరు భద్రిరాజు కృష్ణమూర్తిగారు.గిడుగు గురజాడల వారసులుగా వ్యావహారిక భాషోద్యమ లక్ష్యాన్ని,సర్వోన్నత విద్యాస్థాయివరకు విస్తరింపజేసి కృతకృత్యులయి తెలుగు భాష సమగ్రాభివృద్ధికి బహు విధాలుగా కృషి చేసారు. తెలుగు మధ్య ద్రావిడ కుటుంబ భాష అని నిరూపించిన భద్రిరాజు.భాషాశాస్త్ర పరిశోధనల్లో మకుటం లేని మహారాజు.తెలుగులో వృత్తి మాండలికాలే తప్ప కుల మాండలికాలు లేవని రుజువుచేసిన ఘనతా ఆయనదే.వ్యవసాయ,చేనేత వృత్తి మాండలిక పదకోశాలూ భద్రిరాజు సంపాదకత్వంలోనే రూపుదిద్దుకున్నాయి.

## బాల్యం ఉద్యోగం

కృష్ణమూర్తిగారు 1928 జూన్ 19వ తేదీన ఒంగోలులో జన్మించారు.తల్లి భారతమ్మ,తండ్రి సుబ్రహ్మణ్యం,భార్య శ్యామల. భద్రిరాజు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తెలుగులో బి.ఏ.(ఆనర్స్) తో పట్టభద్రులై అక్కడే అధ్యాపకులుగా నియుక్తులయ్యారు.ఆ తరువాత అమెరికా వెళ్ళి యూనివర్సిటి ఆఫ్ పెన్సిల్వేనియాలో భాషాశాస్త్రంలో స్నాతకోత్తర స్థాయి పట్టా పొంది (1955), తెలుగు క్రియా ప్రాతిపదికల మీద పరిశోధన చేసి పిహెచ్.డి. డిగ్రీ అందుకున్నారు (1957). తిరిగి వచ్చిన తరువాత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రీడర్‌గా పని చేసిన మీదట ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర స్థాపకాచార్యులుగా ప్రవేశించారు (1962).ఆనాడే వారు దానికి గట్టి పునాది వేసి ఉన్నత భాషా శాస్త్ర అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఫేకల్టి ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా (1973-76), యూనివెర్సిటీ సిండికేట్ సభ్యులుగా (1971-75), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ దక్షిణప్రాంతీయ కేంద్ర గౌరవ సంచాలకులుగా (1978-1982) వారు వివిధ పదవులను సమర్థంగా నిర్వహించారు.హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరుగా ఏడేళ్ళు పని చేసి (1986-93) దాని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారు.అటు మీదట అదే విశ్వవిద్యాలయంలో ఆరేళ్ళ పాటు గౌరవాచార్యులుగా ఉన్నారు.

## ఇతర దేశాలు ఆహ్వానాలు

అనేక విదేశీయ విద్యాలయాలు,అమెరికా, జపాన్,జర్మనీ,రష్యా వంటి దేశాల్లోని సంస్థలూ భద్రిరాజు వారిని ఆచార్య పదవితో ఆహ్వానించాయి.వాటిలో స్టాన్‌ఫర్డ్‌లోని సెంటర్ ఫర్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ద బిహేవియరల్ సైన్సెస్, ప్రిన్స్టన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ, జర్మనీలోని (లీప్‌జిగ్) మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఇన్ ఇవల్యూషనరీ ఆంత్రొపాలజీ ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి. వీటికి తోడు కృష్ణమూర్తిగారి విశిష్టతను సూచించే విధంగా అనేక పదవీ గౌరవాలు వారికి దక్కాయి.లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ ఇండియాకు,ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్‌కు అధ్యక్ష పదవులు,లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ అమెరికా వరిష్ఠ గౌరవ సభ్యత్వం,డిల్లీలోని సాహిత్య అకాడమి కార్యనిర్వాహక వర్గ సభ్యత్వం, తరువాత సదస్యత (ఫెల్లోషిప్) మాత్రమే కాక యునైటెడ్ కింగంలోని రాయల్ సొసైటీ ఆఫ్ ఎడింబర్ వరిష్ఠ విశిష్ట సభ్యత్వం కూడా ఈ సందర్భంలో చెప్పుకోదగ్గది. 2004లో మొత్తం భారతీయుల్లో ఈ గౌరవాన్ని పొందినవారు భద్రిరాజు కృష్ణమూర్తిగారొక్కరే.సాధారణంగా అమెరికాలో పీహెచ్‌డీకి నాలుగేళ్లు పడుతుంది. కృష్ణమూర్తి మాత్రం రెండేళ్లలోనే పరిశోధన పూర్తిచేశారు. 1957లో డాక్టరేటు పట్టా అందుకున్నారు.ఈ సిద్ధాంత పత్రంలోనే తెలుగు మధ్య ద్రావిడ భాష అని శాస్త్రీయంగా రుజువు చేశారు.

## గౌరవాలు

కొత్త డిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసర్చ్‌లో తెలుగు అకాడమి (హైదరాబాదు),సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారన్ లాంగ్వేజస్ (హైదరాబాదు) వంటి సంస్థల పాలక మండళ్ళలో అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్ (కొత్త డిల్లీ) తాలూకు ఇండియన్ అడ్వైజరీ కమిటీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (హైదరాబాదు) భారత ప్రభుత్వపు ప్రణాళికా సంఘంలోని వర్కింగ్ గ్రూప్ ఆఫ్ లాంగ్వేజస్ లోను వీరు సభ్యులు.తెలుగు ధ్వనుల ఉచ్చారణ గురించి ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్ట్యూట్‌లో వీరు చేసిన కృషి విశిష్టమయినది.భారత కేంద్ర సాహిత్య అకాడెమీ నిర్వాహక సభ్యుడుగా కూడా కొంతకాలం పనిచేసాడు.దేశవిదేశాల్లోని అనేక ఉన్నత విద్వత్ సంస్థల నుండి ఇంత గుర్తింపూ ఇన్ని గౌరవాలూ పొందిన వారు కోట్ల మందికి ఒక్కరుండటం అరుదు! అంతటి మాన్యత నందిన కృష్ణమూర్తిగారి మహత్తర కృషి వారు రచించిన వివిధ గ్రంథాల్లో పరిశోధనా వ్యాసాల్లో ప్రస్ఫుటమవుతుంది.

## ఆరు దశాబ్దాల కృషి

భద్రిరాజు కృష్ణమూర్తిగారు దాదాపు ఆరు దశాబ్దాల నుంచి నిర్విరామంగా చేస్తూ వచ్చిన అసదృశమయిన కృషిలో వారి ఘనతను నిరూపించే విశిష్టతలు అనేకం దీపిస్తాయి. భారతదేశం మొత్తం మీద తొలిసారిగా విదేశాల్లో భాషాశాస్త్రాధ్యనం చేసి పరిశోధన కావించారు భద్రిరాజు కృష్ణమూర్తి. భాషాశాస్త్ర సిద్ధాంతాల అనువర్తనం గాని,వివిధ కోణాల్లో భాషాధ్యయనం గాని, భారతీయ భాషల్లో మరో భాషలోనూ జరగనంత కృషి తెలుగు జరగడానికి ప్రధాన కారకులు వీరే.దక్షిణాసియా భాషల్లో ఆధునిక భాషా శాస్త్ర పద్ధతిలో వృత్తిపదకోశాల నిర్మాణం తొలిసారిగా తెలుగులోనే జరగడానికి కారకులు వీరు.తెలుగులోని ఆధునిక భాషా మండలాలను వర్గమాండలికాల స్వరూపాన్ని తొలిసారి శాస్త్రీయంగా నిరూపించినవారూ ప్రమాణ భాషా లక్షణాలనూ ప్రయోజనాలనూ నిర్దిష్టంగా నిర్వచించి స్పష్టపరిచిన వారు కృష్ణమూర్తిగారు.అన్ని స్థాయిల పాఠ్య పుస్తకాల్లోను వాడుక భాషను ప్రవేశపెట్టడానికి జరిగిన ప్రయత్నంలో సఫలత సాధించి సత్ఫలితాలు చూపించారు. విదేశీయులకు వివిధ భాషీయులకు ఇంగ్లీష్ ద్వారా తెలుగు బోధించడానికి సాధన సామగ్రిని తయారు చేశారు. తెలుగు,ఇంగ్లీష్ నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు. తెలుగు అకాడమి చేపట్టిన సామాజిక భాషా పరిశీలన పథకానికి స్వరూప స్వభావాలను,విధివిధానాలు నిర్ణయించారు.ఆధునికమైన తెలుగు భాషకు ఇంగ్లీషులో (గ్విన్ గారితో కలిసి) వ్యాకరణ గ్రంథం రచించారు.

భాషాయోజనావశ్యకతను, భాషాభివృద్ధి వ్యూహాలను విపులంగా చర్చించారు. తెలుగులోనూ ఇతర భారతీయ భాషల్లోను ప్రతికా భాషలో కనిపించే నూతన పద కల్పన విధానాలను పరిశీలించడానికి వీరు దేశంలో ప్రప్రథమంగా ఒక జాతీయ సదస్సు నిర్వహించి దాని ఫలితాలను పుస్తకరూపంలో ప్రచురించారు.దీని ప్రేరణవల్ల పత్రికాభాష ఒక ప్రత్యేక పరిశోధన రంగంగా దేశంలో విస్తరించింది.చదువురాని వయోజనులకు తెలుగు నేర్పడానికి తగిన పుస్తకాలను శాస్త్రీయంగా తయారు చేశారు.

## మాండలికాల సేకరణ

అమెరికా నుంచి వచ్చాక, భాషాశాస్త్రంలో భద్రిరాజు పాండిత్యానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యత్వం లభించింది. సమకాలీన భాష మీద పరిశోధనలు చేయించటం, వాటి ఆధారంగా సమగ్ర తెలుగు కోశాన్ని నిర్మించటం లక్ష్యంగా వృత్తి పదకోశాల నిర్మాణానికి ఒక ప్రణాళిక తయారు చేయమని అకాడమీ ఆయనకు సూచించింది. దాంతో తెలుగునాట వాడుకలో ఉన్న వ్యవసాయ వృత్తి పదకోశం రూపకల్పనకు పూనుకున్నారు.ఈ కృషిలో చేకూరి రామారావు,లింగుట్ల కోనేటప్ప,తూమాటి దొణప్పల సహకారం తీసుకున్నారు. నాలుగేళ్లలో వ్యవసాయ వృత్తిపదకోశం పూర్తయింది. 600 పుటల ఈ గ్రంథం ఓ అపూర్వమైన ప్రయత్నమని అప్పట్లో ప్రశంసలు వచ్చాయి. అకాడమీ సభ్యుడుగా ఉన్నప్పుడే,అబ్బూరి రామకృష్ణారావు,దివాకర్ల వేంకటావధానితో కలిసి తిక్కన పదప్రయోగ కోశ రూపకల్పనలో పాలుపంచుకున్నారు కృష్ణమూర్తి.ఈ ప్రయత్నంలోనే తెలుగులో కుల మాండలికాలు



ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

లేవు, వృత్తి మాండలికాలు ఉన్నాయని నిరూపించారు. ఇదే సమయంలో కొండదొరల భాష మీద పరిశోధన చేసి, "కొండ ఆర్ కుబి ఎ ద్రవిడియన్ లాంగ్వేజ్" ను ప్రచురించారు.

## రచనలు...

భద్రిరాజు వారు తెలుగులోను, ఇంగ్లిషులోను ప్రచురించినవి 25 గ్రంథాలూ నూటికి పైగా పరిశోధన వ్యాసాలు ఉన్నాయి.కృష్ణమూర్తిగారు తెలుగులో ప్రచురించిన పలు గ్రంథాల్లో సంపాదకత్వం వహించారు.వివిధ పత్రికలకు ఆంగ్లం,తెలుగు భాషల్లో వ్యాసాలు కూడా రాశారు.

26 ద్రావిడ భాషల విజ్ఞాన సర్వస్వం.ఇక "భాష, సమాజం,సంస్కృతి" ఏమో భాషపట్ల కనీస అవగాహన ఉన్నవాళ్లకైనా భాషాశాస్త్రం గురించి అర్థమయ్యేలా రాసిన పుస్తకం.

## భాషాశాస్త్రానికి చిరునామా

పద్యంతో సాహితీ ప్రస్థానం ప్రారంభించిన భద్రిరాజు కృష్ణమూర్తి పేరు భాషాశాస్త్రానికి చిరునామాగా నిలిచిపోయింది.అమెరికా, ఇంగ్లాండు,రష్యా,ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో వివిధ భాషాశాస్త్ర సదస్సుల్లో పాల్గొన్న ఆయన తెలుగుభాషను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. "కంటికి కనురెప్ప ఎలాగో మనిషికి భాష అలాంటిది.మనో నేత్రానికి బయటి ప్రపంచాన్ని చూపించేదీ,బయటిప్రపంచానికి మనో నేత్రాన్ని దర్శింపజేసేదీ భాషే" అని మనిషి జీవితంలో భాష పాత్రను ఘంటాపథంగా చాటిన భద్రిరాజు కృష్ణమూర్తి జీవితం ఆదర్శప్రాయం.

## శిష్యవర్గం పరంపర

భద్రిరాజు వద్ద ఆధునిక భాషాశాస్త్ర పద్ధతులలో శిక్షణ పొందిన వారిలో ప్రముఖులు కొందరు.చేకూరి రామారావుబూదరాజు రాధాకృష్ణ,పి.ఎస్.సుబ్రమణ్యంతూమాటి దొణప్ప,ఎన్.కృష్ణకుమారి,

కె.కె.రంగనాథాచార్యులు,జి.ఉమామహేశ్వరరావు మొదలైనవారు.భాషాశాస్త్ర రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి సమున్నతమైన స్థాయిని అందుకున్న కృష్ణమూర్తి తన 84వ ఏట,2012 ఆగస్టు 11న మరణించారు.భాషాపరంగా బహుముఖమైన కృషి ఒక్క చేతిమీద జరిపి పట్టువదలని విక్రమార్కులు అనిపించుకున్నారు.తెలుగు వ్యాకరణం,మాండలిక భాషలు,నిఘంటు నిర్మాణం, యుద్ధాలను సృష్టించింది. అందుకే వుంది.కలసిపోయాయి.సగటు మనిషి జ్ఞానాభివృద్ధి ఆధునిక సమాజ లక్ష్యం.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి

- బూర్గుల గ్రామంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్21/01/2026**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరుక్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన చాకలి జంగమ్మ, లింగరెడ్డిగూడెం నరసింహులు లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులని నేరుగా లబ్ధిదారుని గ్రామంలోని వారి గృహానికి వెళ్లి అందజేశారు ఫరక్ నగర్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పవన్ కుమార్ లింగరెడ్డిగూడెం శేఖర్ రమేష్ సీనియర్ నాయకులు గొంది సాయి రెడ్డి, సి ఎల్లయ్య చక్కటి ప్రభాకర్ సురేష్ పుల్లని రమేష్ ఎల్ నర్సింలు, కుమ్మరి యాదయ్య,యుగంధర్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## కావలి సంజీవ కి 2 లక్షల యాభైవేల రూపాయల ఎల్ వో సి ని అందజేసిన మాజీ - ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కావలి సంజీవ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. రెండు రోజుల క్రితం లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల ఎల్ వో సి మంజూరు చేపించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు...ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, చౌడ శ్రీనివాస్, మోటే శ్రీనివాస్ యాదవ్, నాగిళ్ల శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, నర్సింగరావు, కృష్ణ యాదవ్, జిమ్ వేణు, దుగ్యాల ప్రసాద్, ఉలిపిశ్యాం, గుమస్తా మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్టలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

ఈరోజు 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపైగల శివ మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకల కార్యక్రమానికి దేవాలయ ముఖ్య సలహాదారులు & డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి మార్కండేయుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అచంచలమైన విశ్వాసం, ధైర్యం మరియు ధర్మనిష్ఠతో యమునికే ఎదురు నిలిచి అమరత్వాన్ని పొందిన ఆదర్శ పురుషుడు మార్కండేయుడని, స్వామివారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు బేతి గోపాల్, ఎర్వ శంకరయ్య, జనార్ధన్, దత్తాత్రేయ, ప్రభాకర్, ప్రవీణ్, రమేష్, రవి, రాములు, రాజు, రాము, మహేష్, దత్తు, ఎల్లయ్య, రాజకుమార్, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, మల్లేష్ గౌడ్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సరూర్ నగర్ చెరువు పునరుద్ధరణ

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి21నీలగిరి వార్త**

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రభుత్వ అనుమతితో హైడ్రా టేక్ ఓవర్ చేసిందని చెప్పారు. మార్చి నాటికి పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 150 ఎకరాల్లో ఉండే చెరువు ప్రస్తుతం 90 ఎకరాలే ఉందన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చెరువులోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## నిజాంపేట్ సర్కిల్ పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి – సిఐటియు డిమాండ్






**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

తెలంగాణ మున్సిపల్ & వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ మేనేజర్ రమేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ & వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ముఖ్యంగా కార్మికులకు ప్రమాదమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు, నిజాంపేట్ సర్కిల్ లో పనిచేస్తున్న పారిశుభ్రత కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని జిహెచ్ఎంసి, మున్సిపల్ కార్మికులకు కనీస ఉద్యోగ భద్రత, మరియు పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో కార్మికులు,శ్రామికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు,నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్లో పనిచేస్తున్న ఉద్యోగులను కార్మికులను అందర్నీ నూతనంగా ఏర్పడిన జిహెచ్ఎంసి కార్మికులుగా ఉద్యోగులుగా పరిగణించాలని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయొద్దని తెలియజేశారు. జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం ఉద్యోగులకు కార్మికులకు జీతభత్యాలు చెల్లించాలని అన్నారు, కార్మికులకు పనిముట్లు, కార్మికులకు సబ్బులు, నూనెలు సకాలంలో ఇవ్వగలరని కోరారు, మెయిన్ రోడ్ల పైన రోడ్డు శుభ్రత చేసే కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని రాబోయే రోజుల్లో నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరూ ఐక్యంగా సమస్యలపై పోరాడాలని పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నికృష్ణ, సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి పెంటయ్య, నాయకులు , చెన్నయ్య,నాగలక్ష్మి, లక్ష్మి, నరసింహ, మద్దిలేటి, నరసింహ, నర్సింగ్ రావు, లక్ష్మి, బాలస్వామి, నాగ శేషు, కవిత,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ, మున్సిపల్లో పని చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలి

- ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసు రత్నం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కొత్తగా జీహెచ్ఎంసీ లో విలీనం అయినా మున్సిపల్ కార్మికులకు జీహెచ్ఎంసీ లో ఇచ్చే వేతనాలు ఇవ్వాలని, అలాగే కార్మికులకు వచ్చే బెనిఫిట్లు ఇవ్వాలని నిజాంపేట్ సర్కిల్ మేనేజర్ రమేష్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ నుండి జీహెచ్ఎంసీ లో విలీనం అయినా కార్మికులకు జీహెచ్ఎంసీ వేతనాలు ఇవ్వాలని వారు గుర్తు చేశారు. చనిపోయిన కార్మికుల స్థానాలలో వారి వారసులను, రిటైర్ అయినా కార్మికల స్థానాలలో వారి వారసులను భర్తీ చేయాలనీ వారు డిమైండు చేశారు. అలాగే గతంలో చేసిన డిమైండు ప్రకారం మున్సిపల్, జీహెచ్ఎంసీ లో పని చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలనీ వారు డిమైండు చేశారు. మరణించిన కార్మికుల దహన సంస్కార ఖర్చుకు 30,000/- రూపాయలు ఇవ్వాలని వారు కోరారు. అలాగే కార్మికుల ఆరోగ్యం ప్రతి మూడు నెలలకు ఒక సారి పరిశీలించాలని వారు గుర్తు చేశారు. కనుక పై డిమైండులు వెంటనే పరిష్కరించాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమలను నిర్వహిస్తాము అన్ని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాద్ రావు, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశీ. యాదయ్య, రాములు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణానికి సిమెంటు అందిస్తా

- జాలే నరసింహారెడ్డి సోదరులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఫోటో వీడియో వెల్పర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి తనవంతుగా సిమెంటును అందిస్తానని చీత్రియాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఆయన సోదరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాలే తిలక్ రెడ్డి తెలిపారు. బుధవారం దేవరకొండ ఫోటో వీడియో వెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు సమడం జయరాములు తోపాటు కమిటీ సభ్యులతో కలిసి జాలే నరసింహారెడ్డి బ్రదర్స్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ భవన నిర్మాణానికి సహాయం అందించాలని కోరడంతో వెంటనే స్పందించిన ఆయన భవన నిర్మాణానికి సిమెంటును అందిస్తానని తెలిపారు . ఈ సందర్భంగా అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు జాలే నరసింహారెడ్డి బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సందీప్, మణిదీప్, రాజశేఖర్, శివ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు



## నేతాజీ నగర్ కాలనీలో మౌలిక వసతులపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతిపత్రం

- అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ నెలకొన్న సమస్యలు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం అందించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలు డ్రైనేజ్ పైప్ లైన్ సిసి రోడ్లు వేయించాలని కోరారు. నేతాజీ నగర్ కాలనీలో మురుగునీరు పోవడానికి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కి వివరించడం జరిగింది.మరి ముఖ్యంగా నేతాజీ నగర్ కాలనీలో పేద మధ్య తరగతి కుటుంబాలు జీవిస్తున్నాయి. కాబట్టి ప్రతిరోజు పనికి వెళ్లే చాలామంది పేదవాళ్లు నల్లగండ్ల చెరువు కట్ట కింద ఉన్న దారి గుండా వెళ్లేవారు. ఇప్పుడు ఆ దారి మూసివేయబడింది. కాబట్టి లేబర్ ప్రజలకు ఆధార కూడా వెళ్లేలా చేయాలని ఆ దారిని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. మరి ముఖ్యంగా నేతాజీ నగర్ కాలనీలో దాదాపు 620 ప్లాట్లు వేల కుటుంబాలు జీవిస్తున్నారు శానిటేషన్ సిబ్బంది జిహెచ్ఎంసి ప్రతిరోజు మోరీలో చెత్త పేరుకుపోయి చెత్తాచెదారంగా మారుతుంది కాబట్టి శానిటేషన్ సిబ్బందిని కూడా కాలనీకి కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కార్యదర్శి మణికంఠ, బంజారా సంఘం అధ్యక్షులు హనుమంతు నాయక్ పాల్గొన్నారు.



## ఏ ఆర్ కంటి హాస్పటల్ ను సద్వినియోగం చేసుకోవాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఏ ఆర్ కంటి హాస్పిటల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం నాడు పట్టణంలోని నిర్మల హాస్పిటల్ రోడ్ లో అలీ సాహెబ్ పాషా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ కంటి హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, గడ్డం వెంకన్న, కాంట్రాక్టర్ జలీల్, వైద్యురాలు పి, వనజ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల దగ్ధమైన కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఆర్థికంగా నష్టపోయిన గాంధీనగర్ కు చెందిన పున్న అలివేలు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్ లో నివాసముంటున్న లిపున్న అలివేలు ఇంట్లో విద్యుత్ షాక్ సర్క్యూట్ అయి ఇంట్లో ఉన్న సామాగ్రి దగ్ధం అయినందున నేడు వారి స్వగృహానికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు . ఎమ్మెల్యే వెంట దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# 19 వార్డ్ నుండి బిజెపిలో చేరికలు

**- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సంకినేని వెంకటేశ్వరరావు**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డు నుండి భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు ఆకారపు పరిపూర్ణా చారి - ఉషారాణి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నుండి 30 మంది భారతీయ జనతా పార్టీలో చేరారు. వార్డుకు చెందిన పిడమర్తి కీర్తి–లవన్ లకు బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ శాసన సభ్యులు సంకినేని వెంకటేశ్వరరావుపార్టీ కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో అత్యధిక కౌన్సిలర్ స్థానాలు గెలుచుకొని చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని తెలిపారు... చైతన్యవంతమైన విద్యావంతులైన, మేధావులైన పట్టణ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి పట్టం కడతారని అన్నారు... కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపాలిటీలో అత్యధిక పనులు జరుగుతున్నాయని తెలిపారు పార్టీలో చేరిన వారిలో నిమ్మల కావ్య ,నిమ్మల పురుషోత్తం, తీపి రెడ్డి శంకర్, యానాల శివ, జలగం లింగరాజు, తోట శ్రవణ్ , కుశీచం సంపత్, బొడ్డు అంజి ,కొండూరి శివ, కలిగిరి సందీప్, సుంకరబోయిన కోటి, నడిపల్లి పృథ్వి, గొర్రె కృష్ణ ,నిమ్మల శ్రీకాంత్ , షేక్ మోసిన్ , నారబోయిన శ్రీకాంత్, షేక్ రహీమ్ కాంత్, సోము లింగయ్య, షేక్ జావిద్ లు ఉన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మండల అధ్యక్షులు సంధ్యాల సైదులు, జిల్లా నాయకులు బండపల్లి శ్రీనివాస్, గన్నోజు భరత్, వాంకుడోత్ శ్రీనివాస్ నాయక్ , వార్డు నాయకులు పూసపల్లి కృష్ణ, మామిడి వెంకన్న, కన్నా సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఎక్సలెన్సీ అవార్డును అందుకున్న గొట్టిపర్తి శ్రీకాంత్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

స్వామి వివేకానంద ఎక్సలెన్సీ అవార్డును పొందిన సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గొట్టిపర్తి శ్రీకాంత్ . బుధవారం తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం హైదరాబాదులో సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బత్తుల హేమంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో ఈ అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, బొగ్గారపు దయానంద్ లు హాజరై గొట్టిపర్తి శ్రీకాంత్ కు అవార్డు అందజేశారు. 2000 వ సంవత్సరములో శ్రీ సాయి వాసవి కంప్యూటర్ సంస్థ యందు ప్రస్థానం మొదలు పెట్టిన శ్రీకాంత్ కంప్యూటర్ విద్యను విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఆసక్తి కలిగిన వారికి కంప్యూటర్ నేర్పించారు. 2012 వ సంవత్సరంలో మీ సేవా కేంద్రం ప్రారంభించి దాని ద్వారా పలువురికి ఉపాధి కల్పిస్తు 2016 వ సంవత్సరంలో తెలంగాణ మీ సేవ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు ఎంతో మందికి ఆపదలో ఉన్నవారికి సహకారాన్ని అందించారు. అదేవిధంగా 2025లో రాష్ట్ర కోశాధికారిగా ఉండి నిరుపేదలకు, తోడునీడగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలుచేపట్టారు. మీ సేవ ఆపరేటర్ల సమస్యలపై నిరంతరం వెన్నంటి ఉండి మీసేవ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించడం జరిగింది. అంతేకాకుండా కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్త దానం, పండ్ల పంపిణి, పేదలకు, వృద్ధులకు, అనాధలకు, భోజనాల ఏర్పాటు చేసి వారి కడుపు నింపిన కార్యదీక్షపరుడు



గొట్టిపర్తి శ్రీకాంత్. వినియోగదారుల హక్కుల సంస్థలో జిల్లా అధ్యక్షుడిగా వినియోగదారుల హక్కుల సాధనకోసం నిరంతరం కొట్లాడి వారి హక్కులను సాధించేందుకు ఎనలేని కృషి చేశారు. ఈ సందర్భంగా గొట్టిపర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా ఎక్సలెన్సీ అవార్డులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందుతానని తెలిపారు.

# జనవరి 24న చలోకోదాడ కు వేలాదిగా తరలిరండి - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్

**మునగాల,ప్రతినిధి నీలగిరి వార్త: జనవరి 21**

మునగాల:కోదాడ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్ని శాఖల అధికారులను మరియు పోలీసులను ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉసిగొలిపి పార్టీ నాయకత్వంపై అక్రమంగా కేసులు నమోదు చేసి, బెదిరిస్తూ పోలీస్ లాంటి రాజ్యాన్ని, అధికార కాంగ్రెస్ పార్టీ లాటీ రాజ్యాన్ని గా అమలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడాన్ని నిరసిస్తూ జనవరి 24న నిర్వహించే చలో కోదాడ కార్యక్రమానికి మునగాల మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారిని ప్రశ్నించిన పార్టీనాయకులపైన దాడులు దౌర్జన్యాలు చేస్తూ క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల్ని కార్యకర్తలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదేవిధంగా కోదాడ పట్టణంలోని దళిత యువకుడు కర్ల రాజేష్ పై అక్రమంగా కేసులు నమోదుచేసి కోదాడ రూరల్ సిఐ మరియు చిలుకూరు ఎస్సై పథకం ప్రకారం కావాలనే రాజేష్ ని చిత్రహింసలకు గురిచేసి అనారోగ్యం పాలై మరణించడానికి కారణమయ్యారని, నియోజకవర్గం లో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురవుతూ అధికార పార్టీ నాయకుల దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని గత నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వివిధ గ్రామాల్లో తమ పార్టీ నాయకత్వంపై నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన దాడులు దౌర్జన్యాల ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు, మునగాల మండలంలో నారాయణ గూడెం, దళితులపై మరియు తిమ్మారెడ్డి గూడెం,మాధవరం గ్రామాలలో జరిగిన దాడుల పరంపర నేటికీకొనసాగు తుందని,ఈదాడులను ఖండిస్తూ చలో కోదాడ కార్యక్రమానికి తమపార్టీ పిలుపునిచ్చిందని కావున పార్టీ నాయకులు కార్యకర్తలు చలో కోదాడ కార్యక్రమానికి వేలాదిగా తరలి వచ్చి అధికార కాంగ్రెస్ పార్టీ ఆగడాలను నియోజకవర్గంలోని బి.ఆర్.ఎస్. పార్టీనా



యకులు కార్యకర్తలతో పాటు, వివిధ రాజకీయ పార్టీలు నాయకులు, ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు.

# కొండ మల్లెపల్లిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన భవన ప్రారంభోత్సవం

**నీలగిరి వార్త, కొండ మల్లెపల్లి:**

వినియోగదారులకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టిజీబీ) కొండ మల్లెపల్లి శాఖ మరియు అస్సెట్ మేనేజ్మెంట్ హబ్ కార్యాలయం (హావీఎ) నూతన ప్రాంగణాలను బుధవారం రోజు ఘనంగా ప్రారంభించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్యాంక్ గౌరవ ఛైర్మన్ శ్రీ కె. ప్రతాప రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మరియు ఖాతాదారుల సదస్సులో ఛైర్మన్ శ్రీ ప్రతాప రెడ్డి గారు మాట్లాడుతూ బ్యాంక్ సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా 934 శాఖలు, 17 రీజనల్ బిజినెస్ ఆఫీసులతో టిజిబి రాష్ట్రంలోనే శాఖల పరంగా రెండో అతిపెద్ద బ్యాంక్‌గా అవతరించింది అని అన్నారు. ప్రస్తుతం దాదాపు ఒక కోటి మంది చేరువలో ఖాతాదారులకు బ్యాంక్ విశేష సేవలందిస్తోంది అని తెలియజేశారు. నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా బ్యాంక్ తరపున భారీ రుణాలను అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 5.22 కోట్ల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఏఐఎఫ్ పథకం కింద ఐదుగురు రైతులకు ట్రాక్టర్ రుణాలను మంజూరు చేశారు. అనంతరం బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల డిపాజిట్ పథకాలు, తక్కువ వడ్డీకే ఇచ్చే బంగారు రుణాలు మరియు డిజిటల్ బ్యాంకింగ్



సేవల గురించి ఛైర్మన్ గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మరియు రీజనల్ మేనేజర్ శ్రీ విజయ్ భాస్కర్ గౌడ్ గారు, చీఫ్ మేనేజర్ (బిజినెస్) శ్రీ దేవేందర్ గారు, సీనియర్ మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీ సి.హెచ్. వెంకటేష్ గారు, ఏఎంహెచ్ మేనేజర్ శ్రీ భాస్కర్ గారు, కొండ మల్లెపల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీ చంద్ర శేఖర్ మరియు ఇతర శాఖల మేనేజర్లు, బ్యాంక్ సిబ్బంది మరియు ఖాతా దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనార్ధన్ వర్మకు ఘన సన్మానం



**- పత్తిపాక,జనార్ధన్ వర్మ ,పెరిక కుల సంఘం జిల్లాప్రధాన కార్యదర్శిగాఎన్నిక ఏకగ్రీవం.నాయకుల హర్షం....**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 21**

మునగాల:సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పత్తిపాక జనార్ధన్ వర్మను బుధవారం కోదాడలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని 22వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన జనార్ధన్ వర్మకు జిల్లాస్థాయి బాధ్యతలు దక్కడం పట్ల కుల పెద్దలు, పార్టీ శ్రేణులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కుల బాంధవులందరినీ కలుపుకొని సంఘ పటిష్టతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా జనార్ధన్ వర్మ పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ రహీం,తొగరు మధు, సైదులు,వెంకట్ రావు,చలమారెడ్డి ,వీరారెడ్డి,రాఘవయ్య,శ్రీనివాసరెడ్డి ,గుడిమెట్ల వెంకటేశ్వర్లు ,గోపిరెడ్డి ,తిమ్మారెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్వీటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రియ శిష్యుడు మహమ్మద్ లతీఫ్

**- ప్రభుత్వం ఎన్వీటి కి అవార్డును బహూకరించాలి**

**- మహమ్మద్ లతీఫ్**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గ క్రీడాకారుల ఆశాజ్యోతి ..క్రీడల కోసం పరితపించే వ్యక్తి ..ఇండోర్ ఔట్డోర్ స్టేడియం నిర్మాణానికి కృషిచేసి , స్పోర్ట్స్ అసోసియేషన్ భవనాన్ని నిర్మించి, నిరంతరం క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి అన్న జన్మదిన వేడుకలు స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో మంగళవారం ఘనంగా జరిగినాయని మహమ్మద్ లతీఫ్ తెలిపారు. యువకుడు క్రీడాకారుడు ఎన్విటి ప్రియ శిష్యుడు ఎం.ఎస్ కన్సల్టెన్సీ అధినేత మహమ్మద్ లతీఫ్ ఎన్విటిని శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి కేకు కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ లతీఫ్ మాట్లాడుతూ ఎన్విటి అన్న మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని క్రీడాకారులకు మరిన్ని సేవలు అందించాలని హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో బి .ఎన్ .ఆర్ బాబా, బిక్కుమాళ్ళ లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, హర్షద్ ,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# దేవరకొండ బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు కేటాయించాలి

**- బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ సమావేశం**

**- తన వంతుగా నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన బ్రాహ్మణులు సురభి కృష్ణమూర్తి శర్మ చంద్రశేఖర్ శర్మ**

**- దాతలు సహకరిస్తే భవన నిర్మాణం పూర్తవుతుంది**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ లో బ్రాహ్మణ సంఘ భవనానికి నిధులు కేటాయించాలి దేవరకొండ లో బ్రాహ్మణ సంఘ భవనానికి నిధులు కేటాయించాలని బ్రాహ్మణ సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు కురుమేటి రవి ప్రసాద్ శర్మ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం దేవరకొండ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంఘం సమావేశంలో మాట్లాడారు ఎమ్మెల్యే బాలు నాయక్ తో పాటు దాతలు ముందుకు వచ్చి భవన నిర్మాణం పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. పేద బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలు అందజేయాలన్నారు. సంఘ భవనానికి సురభి కృష్ణమూర్తి శర్మ చంద్రశేఖర్ శర్మలు తమ వంతుగా విరాళం అందజేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వైద్యుల కృష్ణమూర్తి శర్మ , శ్రీనివాస్ శర్మ, గంప శశి ,ప్రభాకర్ శర్మ ,నరహరి రావు , వెంకట్రావు శర్మ ,తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరిక

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమం 6 గ్యారంటీలు చూసి బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని డిండి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శాంతిగూడెం సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం డిండి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శాంతిగూడెం సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ నుండి శ్రీకాంత్, వెంకటేష్, లక్ష్మణ్, కిరణ్, కిషోర్, అఖిల్, మధు, వెంకటయ్య, సంతోష్, రాజు, సంజయ్ నిజాం నగర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వింజమూరు శేఖర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ ఉప సర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్య ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో దేవరకొండ మాజీ జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ పాప నాయక్, పెద్దగట్టు సర్పంచ్ నారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు కిన్నెర హరిక్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లట్టుపల్లి శేఖర్ రెడ్డి, కోటయ్య, వెంకటయ్య, సంజీవ, రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ నూతన కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన

## - ఎం. పూర్ణచందర్



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపల్ నూతన కమిషనర్ గా ఎం పూర్ణచందర్ పదవీ బాధ్యతలను చేపట్టారు. స్పెషల్ గ్రేడ్ కమీషనర్ గా ప్రమోషన్ పొంది దేవరకొండ మునిసిపల్ కమీషనర్ గా బదిలీపై వచ్చిబాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా కమిషనర్ యం. పూర్ణచందర్ మాట్లాడుతూ దేవరకొండ పురపాలకను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం కోసం కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులను పరిశుభ్రత తో పాటు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

# ఆధునిక సౌకర్యాలతో స్పర్శ పిల్లల హాస్పిటల్ ప్రారంభం

**- ప్రారంభించిన డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్**

**- సూర్యాపేట మెడికల్ హబ్ గా మారుతుంది**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మల హాస్పిటల్ రోడ్ లో ఆదునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన స్పర్శ పిల్లల హాస్పిటల్ ను బుధవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యా పేట మెడికల్ హబ్ గా మారుతుందని అన్నారు. సూర్యాపేట లో గత పది సంవత్సరాల కాలంలో దాదాపుగా 200 ప్రైవేట్ హాస్పటల్ ప్రారంభమయ్యాయని, సూర్యాపేటలో కార్డియాలజీ న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, యూరాలజి, నెప్రాలజి వంటి వైద్య సేవలు లభిస్తున్నాయని, మోకాళ్ళ చిప్పలు మార్చే వైద్యం సూర్యాపేట వైద్యులు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో సూర్యాపేటలో బైపాస్ సర్జరీ కూడా లభిస్తుందని అన్నారు. .సూర్యాపేటలో స్థానికుడైన తిరునగరు భరత్ ఎంబిబిఎస్ ఎండి పూర్తి చేసి స్థానిక ప్రజలకు తక్కువ ధరలో వైద్యం అందించడం కోసం స్పర్శ పిల్లల హాస్పిటల్ ను అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. చిన్న పిల్లల వైద్యం కోసం చాలామంది హైదరాబాదు కు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, స్పర్శ హాస్పిటల్ లో తక్కువ ధరలో నాణ్యతగల వైద్యాన్ని పేదలకు అందించి ప్రముఖ హాస్పిటల్ గా పేరు సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ చైర్మన్ డాక్టర్ ఆనంద్ దాంగ్డే, అడ్వకేట్ వూర గాయత్రి, నిర్వాహకులు డాక్టర్ తిరునగరు భరత్, తిరునగరు శ్రీనివాస్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వాహనం డికొని రికార్డ్ అసిస్టెంట్ దుర్మరణం

**మద్దిరాల నీలగిరి వార్త జనవరి 22**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని రికార్డ్ అసిస్టెంట్ దుర్మరణం పాలయ్యాడు మండల కేంద్రం మద్దిరాల తహ సిల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్న మచ్ కురి రాజేష్ తండ్రి (లేటు) సాయిలు వయస్సు 22 సంవత్సరాలు రాజేష్ తేదీ 20-01-2026 రోజున రాత్రి అందాల 9 గంటలకు తన హోండా షైన్ బైకు నంబర్ ం+16బి2976 పై కుంటపల్లి నుండి మద్దిరాల వైపు వస్తుండగా మద్దిరాల శివారున అతనికి ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నడిపి అదుపు చేయలేక రికార్డ్ అసిస్టెంట్ అయిన మచ్చుకూరి రాజేష్ కు ఎదురుగా వచ్చి టక్కరివ్వగా అతని ఎడమ కాలుకు తలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే రాజేష్ చనిపోయాడు తల్లి మచ్చుకూరి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్మాస్టర్ చేసి మృతదేహంను అతని బంధువులకు అప్పగించినట్లు స్థానిక ఎస్సై వీరన్న తెలిపారు.

# మండల కేంద్రాల్లోజరిగే రౌండ్ టేబుల్ సమావేశాలను విజయవంతం చేయండి - ఎమ్మార్పీఎస్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నాం - ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు మాదిగ.బుధవారం విద్యానగర్ లోని మహావీర్ హాల్లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ మృతికి కారకులైన వారిపై సీబీఐ విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించేంత వరకు ఉద్యమం ఆపేది లేదన్నారు. రేపు సూర్యాపేట జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసేందుకు మండల నాయకత్వం ప్రణాళికలు రూపొందించు కోవాలని సూచించారు. అనంతరం ఈనెల 25 న అన్ని మండల కేంద్రాల ప్రధాన కూడళ్ళల్లో మనవ హారాలు నిర్వహించాలని ఎమ్మార్పీ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. భాధ్యులైన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకునేంతవరకు ప్రజా ఉద్యమాన్ని నిర్మించించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు రాజన్న, ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్ బాబు మాదిగ, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎంఎస్పి బొజ్జ సైదులు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ ములకలపల్లి రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ నల్గొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- జిల్లా అధ్యక్షుడిగా కావాటి యాదయ్య యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక**

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ నల్గొండ జిల్లా కమిటీ ఎన్నిక బుధవారం నల్లగొండలో జరిగింది. నల్గొండ జిల్లా కేంద్రంలో 55 మంది సభ్యులు పాల్గొని ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులు కావటి యాదయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూక మల్లేష్ యాదవ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేరుకు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మేడి నర్సింహా,బోర వెంకన్న ,జిల్లా కోశాధికారి యరోళ్ళ సురేష్, జిల్లా ప్రచార కార్యదర్శి కోరెపాక వెంకటయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు యల్లంల శంభులింగం యాదవ్ , జిల్లా సలహాదారులు జే యాదగిరి, కె జగత్ , జిల్లా సహాయ కార్యదర్శి కదిరె జానయ్య,గాలి లింగారెడ్డి, కార్యనిర్వహన అధ్యక్షులు గా గండురి విజయలక్ష్మి ,జిల్లా కమిటీ సభ్యులు గా జెల్లాల రవి,పి నాగేష్, బొడ్డుపల్లి నర్సింహా,సాలి కట్టి రమేష్,వి బాలాజీ లను ఏకగ్రీవంగా గోపాల మిత్రులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిరుమర్తి వెంకన్న, నామ భీక్ష్మం భాస్కర్, వెంకటేశ్వర్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గోపాల మిత్రులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన పరిష్కారం చేయడానికి ముందు ఉంటామని తెలియజేశారు.



# దళితుడైన కర్ల రాజేష్ లాకప్ డెత్ మీద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మౌనం వీడాలి

**- చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డితో పాటు కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో పాల్గొన్న పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి.**

**- దళితుల ప్రాణాలను పోలీసులు తీస్తుంటే, ఆ పోలీసులను ప్రజాప్రతినిధులు కాపాడడం సరి కాదు.- అఖిలపక్షం నేతలు**

**రౌండ్ టేబుల్ సమావేశం హాజరైన వివిధ పార్టీల నాయకులు -**

**వివరణ :-**

**కోదాడ పట్టణంలోని దళిత వర్గానికి చెందిన కర్ల రాజేష్ పోలిసుల చిత్రహింసల వల్ల లాకప్ డెత్ కు గురై మరణించి రెండు నెలలు గడుస్తున్నా రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి" కనీసం నోరు విప్పకపోవడం విచారకరమని"ఇకనైనా మౌనం విడనాడి తక్షణమే స్పందించాలని అఖిలపక్షం నేతలు డిమాండ్"**

**- పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 21**

మునగాల:కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసులపై మరియు ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ఏపూరి రాజు మాదిగ ఎం ఎస్ పి జిల్లాఅధికారప్రతినిధి, అధ్య క్షత వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " కర్ల రాజేష్ ను పోలీసులు చట్టవిరుద్ధంగా అదుపులోకి తీసుకుని తీవ్రంగా చిత్రహింసలు పెట్టడం వల్లనే చనిపోయాడనే విషయం ప్రజలందరికి తెలుసు.అయితే కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా ఎంఎల్ఏ పద్మావతి రెడ్డి గారు కాపాడుతున్నారని అన్నారు. పోలిసులు నమోదు చేసిన కేసులో ఊ1 గా ఎస్ఐ సురేష్ రెడ్డి, ఊ2 గా సిఐ ప్రతాపలింగం లను చేర్చారని , మరి ఊ2 గా ఉన్న సీఐ ప్రతాప లింగంను సస్పెండ్ చేసినప్పుడు ఊ1 గా ఉన్న ఎస్ఐ సురేష్ రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు.చట్టం అందరికీ సమానంగా పని చేయడం లేదని అన్నారు.రాజేష్ లాకప్ డెత్ లాంటి దారుణమైన సంఘటన మరెక్కడా జరగలేదని అన్నారు.అందువల్ల ఇలాంటి దారుణమైన సంఘటన ఇంకా ఎక్కడ కూడా జరగకుండా చూడాలనే ఉద్దేశంతో గత 55 రోజులుగా ఎమ్మార్పీ ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. సామాన్య పౌరులు నేరాలు చేస్తే శిక్షలు పడుతున్నప్పుడు,పోలీసులు నేరాలు చేస్తే శిక్షలు ఉండవా అని ప్రశ్నించారు. పోలిసులు ప్రతిరోజూ ఈ కేసులో సాక్ష్యాలను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో పోస్టుమార్టం రిపోర్ట్ నుండి మొదలుకొని కోదాడ నుండి వీడియో గ్రాఫర్ ను పెట్టుకునే వరకు అన్ని ప్రయత్నాలు చేశారని ఉన్నారు .ఇదంతా జరుగుతున్నా కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట ఎస్పీ నరసింహా గార్లు చోద్యం చూసారని అన్నారు. రాజేష్ మీద ఏ పిర్యాదు లేకుండా చట్టవిరుద్ధమైన కస్టడీ జరిగిందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి గారికి, సూర్యాపేట ఎస్పీ నరసింహా గారికి ఊ= ( డైలీ సిట్యువేషన్ రిపోర్ట్) ప్రకారం సమాచారం ఉన్నపటికీ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించారని అన్నారు.కావున డీఎస్పీ ఎస్పీలను రాజేష్ లాకప్ డెత్ కేసులో ఊ3, ఊ4 గా చేర్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ సంఘటనలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.ఇకనైనా పోలీసుల మీద తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని కోరారు. ఫిబ్రవరి 5 న ఛలో కలెక్టరేట్ పిలుపునిస్తున్నామని, అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నుండి జిల్లా అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ,బిజెపి పార్టీజిల్లాప్రధానకార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ సిపిఐ పార్టీ జిల్లాకార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ రావు, సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, తెలుగుదేశం పార్టీరాష్ట్ర కోశాధికారి ఓరుగంటి ప్రభాకర్, ఎంఐఎం పార్టీ నుండి షేక్ రఫీ, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి తెలంగాణజాగృతి - సంజీవ్ నాయక్. పి అర్ పి పార్టీ - జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, బీఎస్పీ - గోపాల్ యాదవ్, కాంపాటి వీరస్వామి సీపీఐ (మాస్ లైన్)- గొడ్డలి నరసయ్య, సీపీఐ ఎమ్మెల్, -న్యూడెమోక్రసీ-జ నరసింహారావు, ఉదయగిరి, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు , మాలమహానాడు - పిట్టల బ్యాగ్యమ్మ , మరియు వివిధ సంఘాల పార్టీల నాయకులు , కార్యకర్తలు పాల్గొని మద్దతు సంఘీభావం తెలిపారు,ఈకార్యక్రమంలో డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు,రుద్రపోగు సురేష్ మాదిగ, ఎమ్మెస్ పి రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ,కొండపల్లి ఆంజనేయులు, ఏపూరి సత్యరాజు,పిడమర్తి చిన్న వెంకట్రావు, కుడుముల శ్రీను, దుడ్డెల గోపి, పిడమర్తి పెద్ద వెంకట్రావు, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, గుడిపాటి కనకయ్య, లంజపల్లి శ్రీను, కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు కొండలు, బొడ్డు కుటుంబరావు, దాసరి రవి, పంది సాయి,కర్ల శివ, జోగు సైదులు,కుడుముల వేణు, కర్ల కమల్, తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ 1967 హెచ్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపురూప సమ్మేళనం

**దేవరకొండ నీలగిరి వార్త**

చిన్ననాటి స్నేహితులంతా 60 ఏళ్ల తర్వాత తాను చదివిన పాఠశాలలో ఆనాటి విద్యార్థులుగా గడిపిన క్షణాలను తరగతి గదులను పాఠశాలలోని ఉపాధ్యాయులునేర్పిన చదువులను విద్యార్థులుగా చేసిన అల్లరులను జ్ఞాపకంగా నెంబరు వేసుకున్నారు. దేవరకొండ హై స్కూల్ లో 1967 హెచ్ఎస్సీ విద్యను అభ్యసించిన బ్యాచ్ విద్యార్థులు బుధవారం పాఠశాలను సందర్శించి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమ అందరిని ఒక్కతాటి మీదికి తీసుకువచ్చిన కేశవరెడ్డి నరసింహారెడ్డి లను అభినందిస్తూ తమకు పాఠశాల ఎన్నో ఇచ్చిందని 75 ఏళ్ల వయసులో తామంతా తిరిగి తాము విద్యను అభ్యసించిన పాఠశాలకు రావడం చిన్ననాటి స్నేహితులతో ఆనాటి అల్లరులు చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ మధురంగా గడిపారు .ఈ కార్యక్రమంలో సముద్రాల ధనంజయ కేశవరెడ్డి నరసింహారెడ్డి వనం చంద్రమౌళి రావిరాల వీరయ్య బండారు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# కృష్ణవేణి లో క్రీడా మహోత్సవం 2026

**దేవరకొండ నీలగిరి వార్త**



విద్యార్థుల శారీరిక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి క్రీడలు విద్యార్థులకు ఉత్సాహాన్ని కలిగిస్తాయని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సీఈవో శ్రీనివాసరెడ్డి అన్నారు. దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో స్పోర్ట్స్ మీట్ లో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సీఈవో బి. శ్రీనివాస్ రెడ్డి, రఘువీరాచారి, డైరెక్టర్ సి. రాజ్ కుమార్ రెడ్డి, హాజరై జ్యోతి ప్రజ్వలనతో ఆటల పోటీలను ఘనంగా ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల పాఠశాలలో విద్యతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేయడం కోసం ఉపాధ్యాయ బృందం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులను నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి .నవీన్ గౌడ్ , వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# బ్రహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలి

- కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారీ...

నీలగిరి వార్త నేలకొండపల్లిమండలం...

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం బ్రహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలదారి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో అఖిల భారత బ్రహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గా ఇంగువ రామకృష్ణ తో పాటు కమిటీ ప్రమాణాస్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బ్రహ్మణులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తింపు ఇవ్వాలంటే అంతా సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు..తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ను,త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అధిక స్థానాలు కేటాయించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను బ్రహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కూడ రేషన్ కార్డులు కూడ తీసుకోకపోవటం బాధకరమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ రేషన్ కార్డు పొందాలని సూచించారు. 30 లక్షల మంది ఉచితంగా ప్రభుత్వం కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. 30 లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డులు అందించారని అన్నారు. దీని ద్వారా సన్న బియ్యం తో పాటు, వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం బలోపేతం కు కృషి చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు గుర్తించాలంటే ముందుగా బ్రహ్మణులు ఏకతాటి పై రావాలని.. అందుకు వారిలో చైతన్యం తీసుకరావాల్సిన బాధ్యత కమిటీ ప్రతినిధుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ సంఘం ప్రతినిధులు సాయినార్, కె.నరసింహారావు ఉమా ప్రసాద్, నిశాంత్ శర్మ. లావణ్య, లింగ మూర్తి, నరసింహామూర్తి, సర్పంచ్ వెంకట లక్ష్మి, వివిధ పార్టీల ప్రతినిధులు మాను కొండ దుర్గారావు వద్ద జగన్, కడియాల నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు...



# మధ్యాహ్న భోజనం నాణ్యత లో రాజీపడోద్దు చదువు తో పాటు క్రీడలు చాలా అవసరం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యత లో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ అశోకాణి సూచించారు. స్థానిక పాఠశాలను బుధవారం సందర్శించారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించి.... విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి. విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం ను ఇంటి దగ్గర తిన్నంత ఫీలింగ్ ఉండేలా అందించాలని అన్నాడు. మధ్యాహ్నం భోజనం ను ఇంటి దగ్గర తిన్నంత ఫీలింగ్ ఉండేలా అందించాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులలో రాజీ పడొద్దని సూచించారు. అదే విధంగా విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ డి. బాలాజీ, ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# మేడారం మహా జాతర ప్రారంభానికి మరో ఏడు రోజులు

## - జాతర నిర్వహణలో 50 వేల మంది అధికారులు, సిబ్బంది





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతర ప్రారంభానికి మరో వారంరోజులు మాత్రమే ఉండడంతో ఈ జాతర విధివిధమైన ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు కోటిన్నర కు పైగా మంది భక్తులు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేసింది. మేడారం చరిత్రలో గతంలో మరెన్నడూ లేని విధంగా 2026 జాతరకు రూ. 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కేటాయించారు.మరో వందేళ్ల వరకు నిలిచిపోయేలా సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణ అభివృద్ధికై రూ. 100 కోట్లను కేటాయించి రికార్డు సమయంలో పనులను పూర్తి చేశారు. ఈనెల 19 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం ఈ అభివృద్ధి పనులను జాతికి అంకితం చేశారు. జాతర నిర్వహణకు 50,000 మంది అధికారులు, సిబ్బంది ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈజాతరకు వచ్చే భక్తులు మూడు దశలలో వస్తారు. జాతర ప్రారంభానికి ముందుగానే దాదాపు 30 నుండి 35 శాతం అమ్మవార్లను దర్శించుకుంటారు. జాతర సమయంలో 60 నుండి 65 శాతం, జాతర అనంతరం 3 .5 శాతం భక్తులు దర్శించుకుంటారు. ఇందుకుగాను, మేడారం జాతర ప్రదేశాన్ని మొత్తం 8 ప్రధాన పరిపాలనా జోన్ లుగా విభజించారు. ఈజోన్ ఒక్కొక్కటికీ ఒక జిల్లా స్థాయి అధికారిని జోనల్ అధికారిగా, సీనియర్ అసిస్టెంట్ అధికారిని అసిస్టెంట్ జోనల్ అధికారిగా నియమించారు. 42 సెక్టార్లుగా ఏర్పాటుచేసి ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారిని ఇంఛార్జిగా నియమించారు. వీటిలో ముఖ్యంగా, టెంపుల్-చిలకలగుట్ట ప్రాంతాన్ని జోన్ – 1 గా పెట్టి దీనిలో మాస్టర్ కంట్రోల్ రూమ్, మేడారం ప్రోటోకాల్ ఆఫీస్, టెంపుల్ ఎంట్రీ పాయింట్స్, టెంపుల్ ఎగ్జిట్ పాయింట్స్, గద్దెల వద్ద తప్పిపోయిన వారి క్యాంపు, మీడియా సెంటర్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం లను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సు స్టాండ్- రెడ్డిగూడెం ను రెండవ జోన్ గా ఏర్పాటుచేసి బస్సుల అరైవింగ్ పాయింట్స్, మెస్, అధికారులు, ఉద్యోగుల బసను ఏర్పాటుచేశారు. స్తూపం, కొటూరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 3, 4 జోన్లలోనూ తప్పిపోయిన వారి కేంద్రాలు, ఓవర్ ఆల్ మానిటరింగ్ టీమ్స్, షటిల్ బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. ఊరట్టం, శివరాం నగర్, పడిగాపూర్, నార్లాపూర్ లను మిగతా జోన్ లుగా విభజించి తగు ఏర్పాట్లు చేశారు. 21 శాఖలచే సివిల్, నాన్-సివిల్ పనుల నిర్వహణ ఈజాతరకు సంబంధించి సివిల్, నాన్ సివిల్ పనులను 21 ప్రభుత్వ శాఖలు చేపట్టాయి. ఎస్.ఎస్.ఎస్, ఆదివాసీ యూవకులు మొత్తం 2000 వేల మంది ప్రత్యక్షంగా ఈ జాతర నిర్వహణలో స్వచ్చందంగా భాగస్వామ్య మవుతున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన దాదాపు 50 వేల మంది అధికారులు, సిబ్బంది ఈ మేడారం జాతరను సక్రమంగా నిర్వహించడానికి నియమించారు. వీరిలో, ప్రధానంగా ఆరు వేలమందిని ప్రీ-జాతరకు ముందుగా, 32 వేల మందిని నాలుగు రోజుల పాటు జరిగే జాతర సందర్భంగా, ఆరువేలు పైగా సిబ్బందిని జాతర అనంతరం ఏడు రోజులపాటు పనులు నిర్వహించేందుకు కేటాయించారు. మెరుగైన నెట్వర్క్ కమ్యూనికేషన్ కు 27 శాశ్వత సెల్ టవర్స్, 33 వీల్ సెల్ టవర్స్ కోటిన్నర మందికి పైగా హాజరయ్యే ఈ జాతర సమయంలో మెరుగైన మొబైల్ సెల్ సేవలను అందించేందుకు దూమీహా , ఎయిర్ టెల్, జియో తదితర మొబైల్ ప్రొవైడర్లు విస్తృత ఏర్పాట్లు చేపట్టాయి. ఇప్పటికే, 27 మొబైల్ టవర్స్ ఏర్పాటు చేశాయి. మరో, 33 వీల్స్ టవర్లు, 450 ఎంబీ సెట్స్ లను ఏర్పాటు చేశాయి.

# రంగశాయిపేట బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త





భక్తమహాశయుల సహకారంతో రంగశాయిపేటలో రెండేండ్ల కింద వైభవంగా గ్రామ దేవత (బొడ్రాయి) ప్రతిష్ఠ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే మాఘ మాసం వసంత పంచమి జనవరి 22, 23 తేదీలలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడును.నోట్: వాటికి సంబంధించిన పూర్తి సమాచారం కరపత్రం లో పొందుపరచడం జరిగింది. భక్తులు గమనించగలరు.కావున ఇట్టి వేడుకలలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి.ఈ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు మన ప్రాంతానికి శ్రేయస్సు, సుఖసంతోషాలు కలిగించాలని పరమ శివుని, అమ్మవారి ఆశీస్సులు అందాలని కోరుకున్నాము.

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం.
- ప్రతి కుటుంబం మాదిగంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.
- సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన.
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



బుధవారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో సంగెం మండలం 17వ డివిజన్ పరిధిలోని గ్రామాల పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ కు చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 61 మంది లబ్ధిదారులకు 61 లక్ష 7వేల 76 రూ విలువగల కళ్యాణ లక్ష్మీ చెక్కులను అలాగే 62 మంది లబ్ధిదారులకు 25 లక్షల 60వేల రూ విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 2576 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 25 కోట్ల 78 లక్షల 98వేల 816 రూ , 2437 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 8 కోట్ల 14 లక్షల 88వేల రూ చెక్కులను పంపిణీ చేసామన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్దిదారలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.

# హైదరాబాద్‌లో తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

## - సీఎం రేవంత్‌తో లోరియల్ సంస్థసీఇవో భేటీ

దావోస్,జనవరి21నీలగిరి వార్త

ప్రపంచంలోనే తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను హైదరాబాద్లో ఏర్పాటు చేస్తున్నట్లు లోరియల్ సంస్థ ప్రకటించింది. ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్లో ప్రారంభించనుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లోరియల్ సీఈవో నికోలస్ హియరోనిమస్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులతో బ్యూటీ?టెక్ జీసీసీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ జీసీసీ ఏర్పాటుతో లోరియల్‌కు గ్లోబల్ ఇన్నోవేషన్, టెక్నాలజీ, డేటా, సప్లై చైన్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా నిలవనుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో రూపొందించే సాంకేతిక పరిష్కారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న లోరియల్ యూనిట్లకు అందిస్తామని హియరోనిమస్ తెలిపారు. దీంతో గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కార్యకలాపాలకు హైదరాబాద్ ప్రాముఖ్యత మరింత పెరుగనుంది. నవంబర్‌లో జీసీసీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను లోరియల్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లోరియల్ జీసీసీని హైదరాబాద్‌కు తీసుకురావాలన్న ఆలోచనపై ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తి చూపారని, ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రదేశమని చెప్పారు. మెడ్‌టెక్, హెల్త్‌టెక్ మాత్రమే కాకుండా బ్యూటీ?టెక్ వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ ముందంజలోందని మంత్రి అన్నారు. ఇప్పటికే మారియెట్, వ్యాన్ గార్డ్, నెట్ ఫ్లిక్స్, మెక్ డొనాల్డ్స్, హైనెకెన్ , జాగర్ , కోస్ట్కో వంటి గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీలను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ (టిఎఐహెచ్) గురించి ప్రతినిధి బృందం కు సందర్భంగా వివరించింది. జీసీసీతో పాటు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని లోరియల్ను ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, పరిశ్రమల ఎకోసిస్టమ్‌ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో తయారీ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు హియరోనిమస్ సానుకూలంగా స్పందించారు.

# మన సంస్కృతి సాంప్రదాయాలను ఆచారాలను పాటించడానికి

- ముగ్గుల పోటీలు ఎంతో ఉపయోగపడతాయి. - వరంగల్ మహానగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



సంక్రాంతి పండుగ రైతులకు ఎంతో ఆనందం చేకూరు తుందని వరంగల్ మహానగర పాలక సంస్థ డిప్యూటీ కమి షనర్ ప్రసన్న రాణి అన్నారు బుధవారం రోజున 40 వ డివిజన్లోని ఉర్సు సిఆర్సి భవన్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిపిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమానికి కార్పొరేటర్ మరుపల్ల రవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గతంలో పాటించిన సాంప్రదాయాలను నేటితరం వారు కొనసాగించాలన్నారు మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించదానికి కృషి చేయాలన్నారు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వాళ్ళందరూ బహుమతి పొందాలని అనే కుంటారు కానీ వారి వేసిన ముగ్గులలో న్యాయ నిర్ణేతలు వారి ప్రతిభను గుర్తించి సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు బహుమతి రానివారు నిరాశ పడకూడదని ప్రతి ఒక్క రిలో పోటీతత్వం ఉన్నట్లయితే మరోసారి విజయం పొందవచ్చని ఆయన అన్నారు ప్రతి ఇంటి ముందు అందంగా ముగ్గులు వేసి ఉన్నట్లయితే వారి ఇంటి తో పాటు పరిసర ప్రాంతాలన్నీ కూడా చూడము చ్చటగా ఉంటుందన్నారు ఆ ప్రాంతం అంతయు పండుగ వాతావరణం లాగా కనిపిస్తుందన్నారు ఇట్టి ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి ఆమంద వైష్ణవి ద్విత్ యి బహుమతి మోటె అక్షర తృతీయ బహుమతి గోక లావణ్య లతోపాటు ఏడు గురు కన్సోలేషన్ బహుమతులు ముఖ్య అతిథుల చేతుల మీదుగా తీసుకున్నారు ఈ ముగ్గుల పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రాఫ్ట్ టీచర్ కరుణ కుమారి న్యాయ నిర్ణేతగా వ్యవహరించినారు ఇట్టి సమావేశంలో ఆర్ ఐ అశోక్ కుమార్ టీఎంపీఎ రమేష్ సి ఓ సునీత వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్ బిల్ కలెక్టర్ రాజ్ కుమార్ నాయకులు మరుపల్ల గౌతం టి ఎల్ ఏ ఆర్ పి రేణుక హిమబిందు జవాన్ రమేష్ లు ఉన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్ పట్టివేత రూ.5 వేల జరిమానా విధింపు

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 21 :**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామంలో కేజ్ వీల్స్‌తో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై చంద్రకుమార్ శనివారం పట్టుకున్నారు. విచారణలో ఆ ట్రాక్టర్ రంగంపల్లె పరిధిలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన సాగర్‌రావుదిగా గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ, కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపై నడపడం వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపైకి తీసుకురావద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుబడిన ట్రాక్టర్‌ను తదుపరి చర్యల నిమిత్తం సుల్తానాబాద్ తహసీల్దార్‌కు అప్పగించగా, తహసీల్దార్ భషీరుద్దీన్ ట్రాక్టర్ యజమానికి రూ.5,000 జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా..!!

**- 33 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఈదునూరి మల్లేష్**

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 21 :**

రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్ కార్పొరేటర్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈదునూరి మల్లేష్ బరిలో ఉండబోతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న నాయకుడిగా ఆయనకు డివిజన్‌లో విశేష గుర్తింపు ఉంది. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న ఈదునూరి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల మధ్యే ఉంటూ పనిచేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. డివిజన్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లడంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. డివిజన్‌లో తాగునీటి సమస్య, డ్రైనేజీ దుస్థితి, చెత్త నిర్వహణలో లోపాలు, అంతర్గత రోడ్ల అభివృద్ధి వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని మల్లేష్ అన్నారు. తాను గెలుపొందితే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తొలి లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే పేదలకు ఇళ్ల సమస్య పరిష్కారం, వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వడం, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం వంటి అంశాలను తన కార్యాచరణలో ముఖ్యంగా చేర్చుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి చేస్తానని మల్లేష్ పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా పనిచేస్తానని, సమస్య వచ్చినప్పుడు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డివిజన్‌లోనే పరిష్కారం చూపుతానని తెలిపారు. 33వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. డివిజన్ ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి, మాటలతో కాకుండా పనులతోనే తనను నిరూపించుకుంటానని



ఈదునూరి మల్లేష్ ధీమా వ్యక్తం చేశారు.

# నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు సామాజిక బాధ్యత వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీతే ప్రతి బంక్ యజమానులు తమ బంక్ లో నో హెల్మెట్ .. నో పెట్రోల్ ను అమలు చేయాలని ఆదేశాలతో వేములవాడ రూరల్ మండలం లోని పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్.. నో పెట్రోల్ ని అమలు చేయాలని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా మండలం లోని పెట్రోల్ బంక్ యజమానుల కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని, ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులకేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, వాహన దారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకొని వాళ్ళ ప్రాణ రక్షణ చేసుకునే విధంగా చేయుటకు ఈ నో హెల్మెట్ నో పెట్రోల్ విధానం ను ప్రతీ ఒక్క ప్రయాణికుడు విధిగా పాటించాలి అని కోరారు.




# బాధితుల కుటుంబాలని పరమర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన "పెరుమాండ్ల బాలయ్య" మరియు మండలోజు భూలక్ష్మీ "వాసాల ఆనందం" కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శ్రీనివాస్ విజయ్ యాదవ్ ,ప్రేమ్ రాజు తదితరులు పాల్గొన్నారు







# రాజన్న కోడెలను సంరక్షించాలి పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- అర్హతలు ఉన్న వారికే 103 జతల జీవాల పంపిణీ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి కోడెలను తీసుకువెళ్ళే రైతులు వాటిని సంరక్షించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా? ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. గత, ప్రస్తుత ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ









చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానాన్ని బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్ కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేదాశీర్వచనంతో ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వేములవాడకు తరలివస్తున్న నేపథ్యంలో ఎస్పీ ఆలయ ఈవోను అడిగి పరిస్థితిని తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపడుతున్న ఏర్పాట్లపై వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో డీఈ రఘునందన్ ఏఈవోలు జి. శ్రావణ్ కుమార్ జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.







# కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామంలో ఉపాధి హామీ పథకం ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల గ్రామంలో సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం జరిగింది బుధవారం రోజున ఉపాధి హామీ పనులు ప్రారంభం చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన సర్పంచ్ గుండా వెంకటేష్ ఉపసర్పంచ్ గంగారం పాలక వర్గం సంపత్ మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జవ్వాజి సరిత గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయుర్వేద ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సహజ ఆయుర్వేద చికిత్సలు అందుబాటులోకి తేవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా రూ. 30 లక్షల నిధులతో మంజూరైన ఆయుష్ ఆసుపత్రికి బుధవారం శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వైద్య,ఆరోగ్య రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్ శాఖ ద్వారా ఆయుర్వేద,హోమియో వైద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు . త్వరలోనే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మ టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి , ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ , టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ల హరిబాబు మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర టిడిపి కొవ్వూరు పట్టణ అధ్యక్షులు , అర్జిల్లి రామకృష్ణ , సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు బొల్లిన నాగేంద్ర డాక్టర్లు వైద్య సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.



# టాటా చైర్మన్‌తో సిఎం రేవంత్ భేటీ

**- స్టేడియా అభివృద్ధికి సహకరించాలని వినతి**

**- తెలంగాణలో ఏబీ ఇన్‌బెవ్ యూనిట్ విస్తరణకు సిద్ధం**

**దావోస్,జనవరి21 నీలగిరి వార్త**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్-2047 లక్ష్యాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు. హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలావుంటే ప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సంస్థగా పేరుగాంచిన ఏబీ ఇన్‌బెవ్ , తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్‌ను విస్తరించేందుకు భారీగా పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 50కుపైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదికసదస్సులో భాగంగా దావోస్‌లో.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఏబీ ఇన్‌బెవ్ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ అ్ఫర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్, సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడి లభించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఆదాయ వృద్ధి, సామర్థ్య నిర్మాణమే కీలకమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విధాన స్థిరత్వం, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార సౌలభ్యంతో తెలంగాణలో పెట్టుబడిదారుల్లో దీర్ఘకాలికంగా విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. దృష్టి సారించిన సీఎస్ఆర్ వ్యయాలు వంటి అంశాల్లో అవకాశాలపై కూడా చర్చించారు.

# శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పూర్వ వైభవం పునరుద్ధరించాలి

- ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేసి లెక్కలు ప్రజలకు వెల్లడించాలి
- ఎమ్మెల్యే నారాయణరెడ్డిని కోరిన గోళ్ళ సతీష్ కుమార్ బిజెపి

నీలగిరి వార్తమార్కాపురం జిల్లా

మార్కాపురంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం అనేది ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన పవిత్ర క్షేత్రం. శ్రీకృష్ణదేవ రాయలు నిర్మించిన ఈ ఆలయం రాయల సీమ ప్రజల ఇష్టదైవంగా, భక్తుల విశేష ఆరాధన పొందుతూ వస్తోంది. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో రెండు రోజుల పాటు సూర్యకిరణాలు స్వామివారి మీద నేరుగా ప్రసరించడం ఈ ఆలయ విశిష్టతగా, భక్తులకు మహా అదృష్టంగా భావించబడుతోంది. అయితే గత ప్రభుత్వ పాలనలో ఆలయ చారిత్రక, శాస్త్రీయ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకోకుండా చేపట్టిన నిర్మాణ మార్పుల వల్ల ఆలయ సహజ స్వరూపం దెబ్బతిన్నది. నాలుగు గోపురాల నిర్మాణం పేరుతో ఆలయంలో మార్పులు చేసి గందరగోళ పరిస్థితిని సృష్టించారు. ఫలితంగా గత రెండు సంవత్సరాలుగా ధనుర్మాసంలో స్వామివారి మీద పడాల్సిన సూర్యకిరణాలు తాకకపోవడం వల్ల భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదే విధంగా, నాలుగు గోపురాల నిర్మాణం కోసం గత ప్రభుత్వం ప్రజల వద్ద నుంచి విరాళాల రూపంలో డబ్బులు కూడా వసూలు చేసింది. కానీ ఇప్పటికీ ఆ పనులు పూర్తికాకపోవడం, వసూలు చేసిన నిధుల వినియోగంపై సరైన వివరాలు ప్రజలకు తెలియజేయకపోవడం పట్ల భక్తులు, పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధులకు సంబంధించిన పూర్తి లెక్కలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో మా ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఆలయ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయించి, పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. అలాగే శాస్త్రీయంగా, సంప్రదాయానికి అనుగుణంగా అవసరమైన మార్పులు చేసి, మళ్లీ ధనుర్మాసంలో సూర్య కిరణాలు స్వామివారి మీద ప్రసరించే విధంగా చర్యలు తీసుకుంటారని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆశీస్సులతో ఈ పవిత్ర ఆలయం మళ్లీ భక్తుల అదృష్ట



క్షేత్రంగా వెలుగొందాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా మీ నాయకత్వంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారని ఆకాంక్షిస్తున్నాము అని గోళ్ళ సతీష్ కుమార్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నారు.

# సి.ఆర్.పి, వి.ఓ.ఏ లకు శిక్షణా కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మహిళలంతా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో వృత్తి నైపుణ్యత, స్థిరమైన జీవనోపాధి కల్పించుకోవటానికి అవసరమైన రుణ సదుపాయం కల్పించుట వంటి అంశాలపై శిక్షణా కార్యక్రమాన్ని తాళ్లపూడి మండల సమాఖ్య కార్యాలయం లో చేపట్టారు. సి.ఆర్.పి, వి.ఓ.ఏ లకు శిక్షణ తొ పాటు మహిళా సంఘాలకు వివరించటం జరిగిందని ఏ.పి.ఎం మంగాయమ్మ తెలిపారు. మన డబ్బులు..మన లెక్కలు అనే యాప్ ద్వారా మహిళలు తమ ఆర్థిక లావాదేవీలు పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సంఘం లోని 10 వ తరగతి చదువుకున్న మహిళలకు ఈ-నారి శిక్షణ ఇచ్చి మహిళా సంఘాల లావాదేవీలను చూసేందుకు 10 గ్రూపులకు ఓ ఈ-నారీ ని నియమించి వారికి నాలుగురోజుల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు.



# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ్ దృశ్యాలువతో సన్మానించిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి

నీలగిరి వార్త: మార్కాపురం జిల్లా

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ మార్కాపురం రోడ్డు రైల్వే స్టేషన్ రాగా వారికి ఈ ప్రాంత సమస్యల గురించి ఉమ్మడి జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఈ విధంగా వివరించారు. 1.మార్కాపురం రోడ్డు మీదుగా వెళ్లే ప్రతి ఎక్స్ ప్రెస్ మరియు సూపర్ ఫస్ట్ ట్రైన్ లో జనరల్ అదనపు భోగిలను పెంచాలి. 2.మార్కాపూర్ రోడ్డు మీదుగా దేశ రాజధాని న్యూఢిల్లీకి వెళ్లడానికి కొన్ని వీక్లీ ట్రైన్ లను ప్రవేశపెట్టవలసిందిగా కోరారు.
3. అధునాతనమైన ఏసీ మరియు స్లీపర్ క్లాస్ వెయిటింగ్ రూమ్లను ఏర్పాటు చేయాలి. 4.మార్కాపురం రోడ్డు రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్ ఉదయం 8 నుండి సాయంత్రం 8 వరకు అందుబాటులో ఉండేలా చేయాలి.
5. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే రూటులో ఉన్నటువంటి పొదిలి దగ్గర ఒంగోలు కర్నూలు రూట్ లో క్రాసింగ్ హాల్ట్ నీ ఏర్పాటు చేయాలి. 6.తర్లుపాడు రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ మరియు సూపర్ ఫాస్ట్ ట్రైన్లకు నిలబడేటట్లు (స్టాప్)ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంత ప్రజలు నిత్యం తమ రోజువారి జీవన ఉపాధి కోసం మరియు వైద్య పరంగా దూర ప్రాంతాలకు వెళ్ళవలసి ఉంటుంది. జనరల్ బోగీలు తక్కువగా ఉండటం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున అదనపు భోగిలను ఏర్పాటు చేయాలి. మార్కాపురం రోడ్డు రైల్వే స్టేషన్ నుండి శ్రీశైలం మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రానికి వెళ్లాలంటే వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు వారికి వెయిటింగ్ హాల్ సరైనటువంటి వసతులు లేనందున మరియు వేటింగ్ హాల్ చిన్నది గా ఉండటం వల్ల అనేక ఇబ్బందులు పడకుండా అప్పర్ క్లాస్ వెయిటింగ్ హాల్ మరియు స్లీపర్ క్లాస్ వెయిటింగ్ హాల్ ను ఏర్పాటు చేయవలసినదిగా ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కాపురం రోడ్డు రైల్వే స్టేషన్ లో వచ్చినటువంటి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసి ఈ ప్రాంతం యొక్క సమస్యలను తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ మరియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా మరియు షేక్ ఖాసిం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యలు తమరు పరిష్కరించవలసిందిగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

# మార్కాపురం రైల్వే స్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే జీఎమ్‌కు ప్రయాణికుల వినతిపత్రం అందచేసిన సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి మల్లిక్

నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా

రిపోర్టర్ :తిప్పన బోయిన మల్లికార్జున. మార్కాపురం రైల్వే స్టేషన్‌ను సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ్‌ను ప్రయాణికుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి మల్లిక్, మాజీ డీఆర్‌సీసీ సభ్యుడు షేక్ ఇస్మాయిల్, ప్రయాణికుల సంఘం ట్రెజరర్ కొప్పరపు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రంలో మార్కాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి, ప్రయాణికులకు మౌలిక సదుపాయాల మెరుగుదల, రైళ్ల నిలుపుదల, ప్లాట్‌ఫాం వసతులు, శుభ్రత, భద్రత వంటి అంశాలపై తమ సమస్యలను జీఎమ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని జీఎమ్ శ్రీ వాత్సవ్ హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు.



# సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో చోటు సంపాదించిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్

నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా

మార్కాపురం పట్టణంలో ఎలాంటి ఆర్భాటాలు లేకుండా నిరంతరం పేద, బడుగు, బలహీన వర్గాల సేవలో తలమునకలై ఉన్న వ్యక్తి సయ్యద్ గౌస్ మోహిద్దీన్. వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తూ, సేవా రంగంలోనూ రాజకీయాల్లోనూ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. నేటి రాజకీయాల్లో అధికారం కోసం సిద్ధాంతాలు మార్చే పరిస్థితులు కనిపిస్తున్నప్పటికీ, సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాత్రం నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, కష్టసమయాల్లోనూ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట అచంచల విశ్వాసంతో నడుస్తున్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. తన పుట్టిన రోజు సందర్భంగా మార్కాపురం పట్టణంలో పేదలకు బెడ్ షీట్లు పంపిణీ చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సేవల ద్వారా లబ్ధిపొందిన పేదలు, అట్టడుగు వర్గాల ప్రజలు ఆయనను మనస్ఫూర్తిగా ప్రశంసిస్తున్నారు. మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సేవలందించడం ఆయనకు ఉన్న గొప్ప మానవీయ గుణం. ప్రతి ఏడాది తన పుట్టిన రోజు, రంజాన్, బక్రీద్ వంటి పండుగల సందర్భంగా దుస్తులు, నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేయడం, నిరుపేద మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు అందించడం వంటి కార్యక్రమాలు ఆయనకు ఒక ఆనవాయితీగా మారాయి. తన తండ్రి ప్రజల్లో ప్రసిద్ధి చెందిన "మాస్టర్ జీ" పేరుతో మాస్టర్ ట్రస్టు ఏర్పాటు చేసి, నిరంతర సేవలు అందించాలన్న ఆశయాన్ని కూడా వెల్లడించారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల ప్రశంసలు అందుకున్న సయ్యద్ గౌస్ మోహిద్దీన్ రాజకీయ రంగంలో అడుగుపెట్టి, వైసీపీలో కీలక నాయకుడిగా ఎదిగి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వైసీపీపై వచ్చే విమర్శలకు అధికార ప్రతినిధి స్థాయిలో సమాధానం చెబుతూ, కూటమి ప్రభుత్వానికి ఖండిస్తున్నారు. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిపై అమితమైన విశ్వాసాన్ని చాటుతూ, రాజకీయాల్లో నైతిక విలువలు ఇంకా సజీవంగా ఉన్నాయని నిరూపించేందుకు తన చర్యలతో ముందుకు సాగుతున్నారు. ఇలాంటి నైతిక విలువలతో రాజకీయాలు చేసే నేతలు నేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన సేవలను చూసే ప్రజలు అభిప్రాయపడుతున్నారు. తన తండ్రి స్ఫూర్తితో పేద ప్రజలకు సేవ చేయడమే తన జీవితాంత లక్ష్యమని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.





# వైసిపి నాయకులను సత్కరించిన తోట

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ విపృత్త స్థాయి సమావేశం కు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు చెల్లిబోయిన వేణు గోపాల కృష్ణ,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా,పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్,రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు,పరిశీలకులు గిరిజాల బాబు ను పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించిన తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి,చాగల్లు,కొవ్వూరు టౌన్,రూరల్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# చిన్న సన్నకారు రైతులకు ఉచితంగా చెరువుల మట్టిని పొలాలకు తరలించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ

వెల్దుర్తి నీలగిరి వార్త జనవరి 21

అధికారులను కోరారు. వెల్దుర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో రైతులతో కలిసి మండల డిప్యూటీ తాసిల్దార్ గురు స్వామి రెడ్డి కి వినతి వినీత పత్రం ఇవ్వడం జరిగినది .అనంతరం దాదిపోగు నవీన్ మాదిగ మాట్లాడుతూ వెల్దుర్తి మండల పరిధిలోని సుదే పల్లి, రత్నపల్లి గోవర్ధనగిరి ,నరసాపురం, ఎస్ బోయినపల్లి తదితర గ్రామాల్లో చిన్న సన్నకారు రైతుల భూములు సారవంతంగా లేక సరైన పంటలు దిగుబడి చేయలేక పోతున్నారు రైతులకు సారవంతమైన చెరువుల మట్టిని ప్రభుత్వం ఉచితంగా తరలించాలని, ఇరిగేషన్ మైనింగ్ శాఖల వారు సహకరించి రైతులకు ఉచితంగా మట్టిని తరలించాలని ఇందుకు ప్రభుత్వమే చెరువుల నుండి మట్టి రవాణా ఖర్చులు విజి రాంజీ పథకం ద్వారా ప్రభుత్వం భరించి రైతులను ఆదుకోవాలని కోరారు, ప్రభుత్వము ఉన్నతాధికారి స్పందించి వెంటనే చిన్న సన్నకారు రైతులకు మట్టిని తరలించేందుకు అనుమతి ఇవ్వాలని ,అలాకాకుండా చెరువుల మట్టిని అమ్ముకోవడానికి అధికారులు అనుమతులు ఇస్తే రైతులతో కలిసి భారీ ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు టైలర్ రాముడు, రామ గిడ్డయ్య , సురేష్ తో పాటు సుదే పల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులుగా జొన్న బాలకృష్ణ

కొవ్వూరు కొవ్వూరునియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులుగా జొన్న బాలకృష్ణ నియమితులయ్యారు. కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామానికి చెందిన కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ని నియమిస్తూ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గంగుల గోపాలకృష్ణ యాదవ్ తెలిపారు. ఈ పదవి కాలవ్యవధి రెండు సంవత్సరాలు జొన్న బాలకృష్ణ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ముద్దాడ గణేష్ యాదవ్ కి తూర్పుగోదావరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గంగుల గోపాలకృష్ణ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజవర్గ బీసీ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటానని నీతి నిజాయితీతో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.



# టీ20 ప్రపంచ కప్ 15 జట్ల స్క్వాడ్స్ విడుదల




టీ20 ప్రపంచ కప్ కోసం 15 జట్లను ప్రకటించారు. అంతకుముందు, 15 మంది సభ్యులతో కూడిన టీం ఇండియా జట్టును ప్రకటించారు. దీని తర్వాత, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మరియు ఆస్ట్రేలియన్ క్రికెట్ బోర్డు టీ20 ప్రపంచ కప్ కోసం తాత్కాలిక జట్లను ప్రకటించాయి. ఇప్పుడు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మరియు ఆఫ్ఘనిస్తాన్ కూడా తమ టీ20 ప్రపంచ కప్ జట్లను ప్రకటించాయి. దీని ప్రకారం, రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 జట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.జింబాబ్వే: సికందర్ రజా (కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, ర్యాన్ బర్ల్, గ్రేమ్ క్రీమర్, బ్రాడ్లీ ఎవాన్స్, క్లైవ్ మదాండే, టినోటెండా మపోసా, తడివానాషే మారుమణి, వెల్లింగ్టన్ మసకద్జా, టోనీ మునియోంగా, తషింగా ముసెకివా, బ్లెస్సింగ్ ముజారబానీ, రిచర్డ్ నైగరావానీ, బ్లెస్సింగ్ ముజారబానీ,ఇంగ్లాండ్ టీ20 జట్టు (తాత్కాలిక): హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కుర్రాన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టోంగ్, ల్యూక్ వుడ్.ఆస్ట్రేలియా టీ20 జట్టు (తాత్కాలిక): మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.ఒమన్ టీ20 జట్టు: జతీందర్ సింగ్ (కెప్టెన్), వినాయక్ శుక్లా, మహ్మద్ నదీమ్, షకీల్ అహ్మద్, హమ్మద్ మీర్జా, వసీం అలీ, కరణ్ సోనోవాల్, షా ఫైసల్, నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మెహమూద్, జై ఒడెదర, షఫీక్ జాన్, ఆశిష్ రమానంది, హసీన్ ఒడెదర, జితీన్.దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, డెవాల్డ్ బ్రీవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, క్వేనా మఫాకా, లుంగి ఎన్‌గిడి, జాసన్ స్మిత్, కార్బిన్, జార్జి లిన్నియా, జార్జి లిన్నియా.నెదర్లాండ్స్ టీ20 జట్టు: స్కాట్ ఎడ్వర్డ్స్ (కెప్టెన్), కోలిన్ అకెర్మాన్, నోహ్ క్రూస్, బాస్ డి లీడే, ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాసెన్, కైల్ క్లైన్, మైఖేల్ లెవిట్, జాక్ లియోన్-కాచెట్, మాక్స్ ఓ'డౌడ్, లోగాన్ వాన్ బీక్, టిమ్ వాన్ మ్వెలోఫ్, టిమ్ వాన్ మ్వెలోఫ్ మీకెరెన్, సాకిబ్ జుల్ఫికర్.ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సైదిఖుల్లా అటల్, ఫజల్‌హాక్ ఫరూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్ హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీజే దర్విష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్.ఇనమీబియా ౧20 జట్టు: గెర్హార్డ్ ఎరాస్మస్ (కెప్టెన్), జేన్ గ్రీన్, బెర్నార్డ్ స్కోల్జ్, రూబెన్ ట్రంపెల్మాన్, జీజీ స్మిత్, జాన్ ఫ్రీలింక్, లారెన్ స్టీన్‌క్యాంప్, మలన్ క్రుగర్, నికోల్ లాఫ్టీ-ఈటన్, జాక్ బ్రాసెల్, బెన్ షికోంగో, జీజ బాల్ట్, డిలాన్ లీచర్, భ్రూ హీంగెబర్గ్, మాక్స్ హింగో.న్యూజిలాండ్ టీ20 జట్టు: మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి.ఐర్లాండ్ టీ20 జట్టు: పాల్ స్టిర్లింగ్ (కెప్టెన్), మార్క్ అడైర్, రాస్ అడైర్, బెన్ కాలిట్జ్, కర్టిస్ కాంపర్, గారెత్ డెలానీ, జార్జ్ డాక్రెల్, మాథ్యూ హంఫ్రీస్, జోష్ లిటిల్, బారీ మెక్‌కార్తీ, హ్యారీ టెక్టర్, టిమ్ టెక్టర్, లోర్కాన్ టక్కర్, బెన్ వైట్, క్రెయిగ్ యంగ్‌బంగ్లాదేశ్: లిటన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హొస్సేన్ ఎమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షక్ మహేదీ హసన్, రిషాద్ హొస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తన్‌జీమ్ ఎ హసన్, తన్‌జీమ్ ఎ హసన్.ఇటలీ టీ20 జట్టు: వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేంటి, జస్‌ప్రీత్ సింగ్, గ్రాంట్ స్మత్స్, గ్రాంట్ స్మత్స్.నేపాల్ టీ20 జట్టు: రోహిత్ పౌడెల్ (కెప్టెన్), దీపేంద్ర సింగ్ ఎయిరి, సందీప్ లామిచానే, కుశాల్ భుర్టెల్, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా, ఆరిఫ్ షేక్, బసీర్ అహ్మద్, సోంపాల్ కమీ, కరణ్ కెసి, నందన్ యాదవ్, గుల్షన్ ఝా, బి షేర్ రాజభమ్సీ, లోకేశ్ రాజభంసీ, లోకేశ్‌కెనడా టీ20 జట్టు: దిల్‌ప్రీత్ బజ్వా (కెప్టెన్), అజయ్‌వీర్ హుండాల్, అన్ష్ పటేల్, ధిల్లాన్ హెలిగర్, హర్ష్ ఠాక్రే, జస్కరన్‌దీప్ భట్టర్, కలీమ్ సనా, కన్వర్‌పాల్ తత్గూర్, నవనీత్ ధలీవాల్, నికోలస్ కిర్టన్, రవీందర్‌పాల్ సింగ్, సాద్ బిన్ యూ జాఫ్రే, శివంబ్రా శర్మ, మోబ్రా షర్యస్ యువరాజ్ సమ్రా.భారత టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ కీపర్ (వాషింగ్‌టన్ కీపర్), క్వింగ్టన్ కీపర్ రింకూ సింగ్.




## టాప్‌లోకి దూసుకెళ్లిన డారిల్ మిచెల్

న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో మిచెల్ ఒక స్థానం మెరుగుపర్చుకొని టాప్ ర్యాంక్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం మిచెల్ 845 రేటింగ్స్‌తో టాప్‌లో ఉన్నాడు. నిన్నటిదాకా టాప్‌లో ఉన్న టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక స్థానం కోల్పోయి (795 రేటింగ్స్) రెండో ప్లేస్‌కు పడిపోయాడు.మరో స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా ఒక స్థానం దిగజారి (757 రేటింగ్స్) నాలుగో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఇక టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (723 రేటింగ్స్) ఐదో స్థానంలో ఉన్నాయి. అటు సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఒక స్థానం మెరుగుపర్చుకొని టాప్ 10లోకి దూసుకొచ్చాడు. అతడు 670 రేటింగ్ పాయింట్లతో పదో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. దీంతో టాప్ 10లో నలుగురు టీమ్‌ఇండియా బ్యాటర్లు ఉన్నారు.టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గతవారమే నెం 1 దక్కించుకున్నాడు. గతేడాది సౌతాఫ్రికా, తాజాగా న్యూజిలాండ్‌తో సిరీస్‌లో రాణించడంతో విరాట్, దాదాపు నాలుగేళ్ల తర్వాత వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్నాడు. అయితే ఒక్క వారంలోనే కోహ్లీ టాప్ ప్లేస్ కోల్పోయాడు.ఇటీవల భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను న్యూజిలాండ్ 2-1 తేడాతో నెగ్గింది. ఈ సిరీస్‌లో కివీస్ విజయంలో డారిల్ మిచెల్ కీలక పాత్ర పోషించాడు. నిర్ణయాత్మకమైన మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించాడు. ఇక ఓవరాల్‌గా సిరీస్‌లో 352 పరుగులు బాది సత్తా చాటాడు. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన న్యూజిలాండ్ బ్యాటర్‌గా రికార్డు కొట్టాడు. ఓవరాల్‌గా ఈ లిస్ట్‌లో పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ ఆజమ్ (360 పరుగులు జం వెస్టిండీస్, 2016), శుభ్‌మన్ గిల్ (360 పరుగులు జం న్యూజిలాండ్) మిచెల్ కంటే ముందున్నారు.కాగా, వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకోవడం మిచెల్‌కు ఇది రెండోసారి. గతేడాది అక్టోబర్‌లో తొలిసారి మిచెల్ నెం 1 ర్యాంక్‌కు చేరుకున్నాడు. అయితే తొలిసారి అతడు కేవలం మూడు రోజులే టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియాపై అద్భుతమైన ప్రదర్శనతో నవంబర్‌లో డారిల్ మిచెల్‌ను వెనక్కినెట్టి రోహిత్ శర్మ అగ్రస్థానం దక్కించుకున్నాడు.డారిల్ మిచెల్ ఈ సిరీస్‌తో పలు అరుదైన ఘనతలు సాధించాడు. వన్డేల్లో భారత్‌పై అత్యధిక సెంచరీలు సాధించిన రెండో విదేశీ బ్యాటర్‌గా మిచెల్ (4) ఘనత సాధించాడు. ఈ విషయంలో సౌతాఫ్రికా మాజీ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ (5) టాప్‌లో ఉన్నాడు. అలాగే డారిల్ మిచెల్ వన్డేల్లో ఇప్పటిదాకా 54 ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో ఒక్కసారి కూడా అతడు డకౌట్ కాలేదు. అలా ఒక్కసారి కూడా డకౌట్ కాకుండా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రెండో బ్యాటర్‌గానూ రికార్డు కొట్టాడు. ఆసీస్ మాజీ క్రికెటర్ కెప్లర్ వెస్సెల్ 1983-1994 మధ్య 105 వన్డేల దాకా డకౌట్ అవ్వలేదు.

## బంగ్లాదేశ్ విజ్ఞప్తిని తిరస్కరించిన ఐసీసీ

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే నెలలో భారత్‌లో జరగాల్సిన టీ20 వరల్డ్‌కప్‌లో తమ మ్యాచ్‌ల వేదిక మార్చాలంటూ బీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. భారత్‌లో బంగ్లాదేశ్ క్రికెటర్లు, అభిమానులు, మీడియా, సిబ్బందికి భద్రతాపరమైన ముప్పు ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని ఐసీసీ పేర్కొంది. దీంతో షెడ్యూల్ ప్రకారమే మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుందని ఐసీసీ స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమావేశంలో ఐసీసీ నిర్ణయం తీసుకుంది.వేదిక మార్పుపై బీసీబీ చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన ఐసీసీ, భారత్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లకు భద్రతాపరమైన అంశాలను స్వయంగా సమీక్షించింది. ఈ క్రమంలో భారత్‌లో మ్యాచ్‌లు జరగనున్న ఏ వేదికల్లోనూ బంగ్లాదేశ్ ఆటగాళ్లు, అధికారులు, మీడియా సిబ్బంది, అభిమానుల భద్రతకు ఎలాంటి ముప్పు లేదని ఐసీసీ నిర్ధారించింది. ఎలాంటి భద్రతాపరమైన ముప్పు లేనప్పుడు టోర్నీలో వేదికలు మారుస్తే భవిష్యత్‌లో ఇతర జట్లనుంచి తరచూ ఇలాంటి ప్రతిపాదనలు వచ్చే అవకాశాలు ఉంటాయని ఐసీసీ పేర్కొంది. "ప్రస్తుత పరిస్థితుల్లో మ్యాచ్ వేదికలను వేరే చోటుకి మార్చడం వల్ల ఐసీసీ పవిత్రతకు భంగం కలుగుతుందని, ప్రపంచ పాలక సంస్థ తటస్థతను దెబ్బతీస్తుందని బోర్డు గుర్తించింది" అని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే ఈ వ్యవహారంపై బీసీబీ అధికారులతో ఇప్పటికే పలుమార్లు జరిపిన చర్చల్లో టోర్నమెంట్ భద్రతా ఏర్పాట్లపై ఐసీసీ వివరణాత్మక సమాచారాన్ని అందించినట్లు తెలిసింది.కాగా, భద్రతాపరమైన కారణాలు సాకుగా చూపుతూ వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు భారత్‌కు రాదంటూ ఇటీవల బీసీబీ ప్రకటించింది. తమ మ్యాచ్‌ల వేదికను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాసింది. అయితే టోర్నీ ప్రారంభానికి చాలా తక్కువ సమయమున్న నేపథ్యంలో వేదికల తరలింపు సాధ్యం కాదని బీసీబీకి ఐసీసీ తేల్చి చెప్పింది. ఈ విషయంపై బుధవారం (జనవరి 21) లోగా ఏదో ఒకటి తేల్చుకోవాలని డెడ్‌లైన్ విధించింది. ఈ క్రమంలోనే ఐసీసీ తాజా సమావేశంలో నిర్ణయం తీసుకుంది. మరి దీనిపై బంగ్లాదేశ్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఐసీసీ చెప్పినట్లు భారత్‌కు వస్తుందా? లేదా టోర్నీ నుంచి తప్పుకుంటుంగా? అనేది ఆసక్తిగా మారింది.అయితే ఈ వరల్డ్‌కప్ టోర్నీకి భారత్‌తోపాటు శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఫిబ్రవరి 07న టోర్నీ ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ గ్రూప్ దశలో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో మూడు కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్, మరో ఒక మ్యాచ్‌కు ముంబయి వాంఖడే స్టేడియాలు వేదికలు కానున్నాయి. వరల్డ్‌కప్‌నకు బంగ్లాదేశ్ జట్టులిట్టన్ కుమార్ దాస్ (కెప్టెన్), మహ్మద్ సైఫ్ హసన్ (వైస్ కెప్టెన్), తాంజిద్ హసన్, మహ్మద్ పర్వేజ్ హొస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షేక్ మెహిదీ హసన్, రిషాద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తాంజిమ్ హసన్ షకీబ్, తస్కిన్ అహ్మద్, ఎమ్‌డీ సైపుద్దీన్, షరీఫుల్ ఇస్లాం





## చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ!

టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే అత్యధిక హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 5వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డ్ సాధించాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా అభిషేక్ శర్మ ఈ ఫీట్ సాధించాడు.అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే హాఫ్ సెంచరీ సాధించడం అభిషేక్ శర్మకు ఇది 8వ సారి. ఈ క్రమంలో అతను ఇంగ్లండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వెస్టిండీస్ ప్లేయర్ ఎవిన్ లూయిస్‌లను అధిగమించాడు. ఈ ముగ్గురు బ్యాటర్లు 25 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు.న్యూజిలాండ్‌పై అత్యంత వేగంగా భారత బ్యాటర్ నమోదు చేసిన టీ20 హాఫ్ సెంచరీ కూడా ఇదే. ఈ క్రమంలో అతను కేఎల్ రాహుల్, రోహిత్ శర్మల రికార్డ్‌ను అభిషేక్ శర్మ అధిగమించాడు. ఈ ఇద్దరూ 23 బంతుల్లో న్యూజిలాండ్‌పై హాఫ్ సెంచరీ సాధించగా.. అభిషేక్ శర్మ 22 బంతుల్లో హాఫ్ సెంచరీ బాది ఈ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు.ఈ మ్యాచ్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన అభిషేక్ శర్మ త్రుటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌తో 84 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అతని విధ్వంసంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోర్ చేసింది.



# పవన్ సార్..ప్రధాని స్థాయికి ఎదిగినా ఆశ్చర్యం లేదు

## నటి నిధి అగర్వాల్ సంలచన కామెంట్స్

తన సినిమాల విడుదల సమయాల్లోనే కాకుండా తరచూ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటూ ఉంటారు నటి నిధి అగర్వాల్. తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని పవన్ కల్యాణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పవన్ కల్యాణ్ ఎంతోమందికి దేవుడితో సమానం. ఆయనంటే అంత క్రేజ్ ఉంది. అలాంటి అభిమానం కొందరికి మాత్రమే సొంతం. ఆయన కూడా అభిమానులను అలానే చూసుకుంటారు. ఆయనతో కలిసి వర్క్ చేసేటప్పుడు నేను ప్రత్యక్షంగా చూశాను. కలిసిన అందరితో బాగా మాట్లాడతారు. 'హరిహర వీరమల్లు'కు వర్క్ చేసే సమయంలో చాలా మంది నా దగ్గరకు వచ్చి 'మీరు మా దేవుడితో వర్క్ చేస్తున్నారు' అని అనేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటారు. వందశాతం కష్టపడతారు. ఎలాంటి విషయాన్నైనా ధైర్యంగా చెబుతారు. నిజాయతీగా ఉంటారు. సినిమాలతో సంబంధం లేకుండా ప్రజలు ఆయన్ని ఇష్టపడతారు. భవిష్యత్తులో ఆయన ప్రధాని అయినా ఆశ్చర్యపడను' అని నిధి అన్నారు.ఒకరిని ఉన్నతస్థానాలకు తీసుకెళ్లడానికి కాకుండా.. తొక్కేయడానికి భారీగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నటీనటులకు కూడా ఎమోషన్స్ ఉంటాయి. నెగెటివ్ ప్రచారం వల్ల మానసికంగా కుంగిపోతారు. వాళ్లతో పాటు వాళ్ల కుటుంబాలు కూడా ఎంతో బాధను అనుభవిస్తాయని నిధి ఆవేదన వ్యక్తం చేశారు.




# డెకాయిట్‌లో ముగిసిన మృణాల్ యాత్ర

టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో మరో కీలక దశలో ఉన్నాడు. వరుసగా విభిన్న కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్న శేష్, ఇప్పుడు భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న తన తాజా చిత్రం 'డెకాయిట్' తో మరోసారి బజ్ క్రియేట్ చేస్తున్నాడు.ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న మృణాల్ ఠాకూర్ తనకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తిగా ముగించుకుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ, సెట్స్‌లో తీసిన కొన్ని ప్రత్యేక ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. టీమ్ మొత్తం కలిసి ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.అడివి శేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇద్దరూ నటనలో మంచి అనుభవం ఉన్నవాళ్లే కావడంతో, ఈ సినిమాలో భావోద్వేగ సన్నివేశాలు బలంగా ఉండబోతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఇటీవలే ఈ హై వోల్టేజ్ డ్రామాకు సంబంధించిన కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసినట్లు సమాచారం. మృణాల్ షూటింగ్ ముగియడంతో, ఇకపై సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరింత వేగంగా సాగనున్నాయి.'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన మృణాల్ ఠాకూర్, ఈ చిత్రంలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆమె పాత్ర కథలో కీలక మలుపులు తిప్పేలా ఉంటుందని చిత్ర వర్గాలు సూచిస్తున్నాయి. ఇదిలా ఉంటే, 'డెకాయిట్' రిలీజ్ డేట్‌పై కూడా మేకర్స్ స్పష్టత ఇచ్చారు. ఈ సినిమాను ఈ ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు. ఉగాది పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం, తెలుగు మరియు హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. పండుగ సీజన్ కావడంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. అడివి శేష్ ఎప్పటిలాగే ఈసారి కూడా కొత్త తరహా కథను ఎంచుకున్నాడు. 'డెకాయిట్' ఒక రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. శేష్ లుక్, ప్రెజెంటేషన్ అన్నీ కొత్తగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలుస్తోంది.ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. అనురాగ్ కశ్యప్, కమలక్ష్మి భాస్కర్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించడం సినిమాకు అదనపు బలాన్ని ఇస్తోంది.




# పవన్ ఉస్తాద్ కోసం చంద్రబోస్ పట్టు

## మేనరిజానికి తగ్గట్లుగా బ్యాక్ గ్రౌండ్ సాంగ్

పవన్ కల్యాణ్  టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్  డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంఇ. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా నెట్టింటిని షేక్ చేస్తుందని తెలిసిందే. తాజాగా మరో క్రేజీ అప్‌డేట్ అందించారు మేకర్స్. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన బ్యాక్ గ్రౌండ్ సాంగ్ రెడీ అయింది. ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్ సెన్సేషనల్ లిరిక్స్‌తో పవన్ స్టార్ మేనరిజాన్ని మరోసారి చూపించబోతుంది. వేచి ఉండండి.. అంటూ చంద్రబోస్ రిలిక్స్ సిద్ధం చేస్తున్న స్టిల్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ స్టిల్ నెట్టింట వైరల్ అవుతూ మరో బ్లాక్ బస్టర్ సాంగ్ రెడీ అవుతుందని చెప్పకనే చెబుతోంది. దేవీ శ్రీ ప్రసాద్ కంపోజిషన్‌లో విశాల్ దడ్‌లానీ పాడిన రంపంపం రంపంపం స్టెప్పేస్తే భూకంపం.. దేఖ్‌లేంగే సాలా సాంగ్ అంటూ లాంగ్ గ్యాప్ తర్వాత పవన్ కల్యాణ్‌లోని స్టైలిష్ డ్యాన్స్‌ను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశారు.




# సోషల్ మీడియా విమర్శలకు దూరం

## దురంధర్ మూవీపై సారా అర్జున్

ఇటీవల సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్' విజయం ఎంతటి హాట్ టాపిక్‌గా మారిందో.. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం కూడా అంతే వైరల్ అయ్యింది. రణ్‌వీర్ సింగ్ , సారా అర్జున్ మధ్య 20 ఏళ్ల వయసు తేడా ఉండడంతో ఈ సినిమా టీజర్ వచ్చినప్పటినుంచే విమర్శలు మొదలయ్యాయి. తాజాగా దీనిపై సారా అర్జున్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఇలాంటి విషయాలు పట్టించుకోను అని అన్నారు. ఇవన్నీ సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలే కదా.. నేను సామాజిక మాధ్యమాల్లో పెద్దగా యాక్టివ్‌గా ఉండను. అందుకే అవి నా వరకు రాలేదు. అయినా.. ఒక విషయంపై ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. 'మనం ప్రశాంతంగా ఉందాం.. పక్కవారిని ప్రశాంతంగా ఉండనిద్దాం' అనే సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. పాటిస్తాను. నాకు 'ధురంధర్' కథ నచ్చింది.  ఆ కథకు నేను న్యాయం చేస్తానని అనిపించింది. అందుకే ఓకే చేశా. బహుశా దీనిగురించి టీజర్ వచ్చినప్పుడే మాట్లాడుకున్నారు. నేను ఆ సమయంలో అసలు ఫోన్ చూడలేదు' అని చెప్పారు. 'నేను చదువుకున్న బోర్డింగ్ స్కూల్‌లో మాకు ఫోన్ లేదు. బయటకు వచ్చిన దగ్గర నుంచి వరుస సినిమాలతో బిజీగా ఉన్నా. అందుకే సోషల్ మీడియా అలవాటు కాలేదు. ఏదైనా పోస్ట్ చేయాలనుకున్నప్పుడు చేస్తానంతే. వినోదం కోసం ఇతర మార్గాలు ఎంచుకుంటా. విరామ సమయంలో ట్రిప్‌లకు వెళ్తుంటా. నేను ఒకేచోట ఎక్కువ రోజులు ఉండలేను' అని సారా అర్జున్ చెప్పారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధురంధర్' గతేడాది డిసెంబర్ 5న విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికీ థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,283 కోట్లు వసూలు చేసింది.

